ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 06, నవంబర్ 2022 | 16 పేజీలు



## సబ్‌సెంటర్లను అందుబాటులోకి తీసుకు రావాలి



జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

16లో...

# పచ్చబడుతున్న పాలేరు



- శరవేగంగా సీతారామ కాల్వ పనులు
- మిగిలిన బీడు భూములకు సాగు నీరు
- ఇప్పటికే నిండు కుండల్లా చెరువులు

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ ఎత్తిపోతల సీతారామ ప్రాజెక్టు కాల్వ పనులను వేగంగా నడుస్తున్నాయి. మండల పరిధిలోని తిప్పారెడ్డిగూడెం, కేశవాపురం, దమ్మాయిగూడెం రెవిన్యూ పరిధిలలో కాల్వ పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించగా అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూనత పనులు వేగంగా పూర్తి చేసేందుకు నిరంతరం గుత్తేదారులకు సూచనలిస్తూ పనులు చేయించేందుకు కృషి చేస్తున్నారు.



2 లో..

# ముంచేనా.. తేల్చేనా?

- మునుగోడు ఉప ఎన్నికపై కోట్లలో బెట్టింగ్
- కుబేరుడెవడు... కుచేలుడెవడు...
- కోట్లలో సాగుతున్న బెట్టింగ్‌లు

కొత్తగూడెం, ప్రభాతవార్త: 'నువ్వా - నేనా... అంటు సాగిన ఉప ఎన్నికల్లో ఇప్పుడు ఎవరు గెలుస్తారనే అంశం అందరినీ ఆలోచింపజేస్తుంది... ఎన్నికల ముందు మా పార్టీ నాయకుడికి ఓటు వేయండి... మా పార్టీ నాయకుడిని గెలిపించండి... మీకోసం మేమున్నాం అంటూ అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించేవారు... కానీ ఇప్పుడు ఎవరు గెలుస్తారనే విషయం హాట్ టాపిక్‌గా మారింది..

2 లో..




Congratulations
and best Wishes on Yours Grand Opening




శ్రీ రక్ష హాస్పిటల్
ఎమర్జెన్సీ | మల్టీ స్పెషాలిటీ | డయాలసిస్ | యూరాలజి
డా॥ జి.వెంకటేశ్వర్లు గారు
MBBS, DA, MD (EMERGENCY MEDICINE)
Trained at Harvard Medical School, Boston, USA



Managing Director Ph: 92469 47773
ఇట్లు
మీ... మిత్ర బృందం

నేడే ప్రారంభం | ది. 6-11-2022 (ఆదివారం) ఉ॥ 10:00 గం॥లకు




విలువైన జీవితానికి... నమ్మకమైన నేస్తం...
శ్రీరక్ష హాస్పిటల్
ఎమర్జెన్సీ | మల్టీ స్పెషాలిటీ | డయాలసిస్ | యూరాలజి
భవాని మెస్ దగ్గర, నెహ్రూనగర్, ఖమ్మం.
92469 47771



ప్రారంభకులు :
శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ గారు
రాష్ట్ర రవాణా శాఖామాత్యులు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2 దశాబ్దాలకు పైగా ఎమర్జెన్సీ వైద్య సేవలందిస్తూ... అధునాతన వసతులతో, అత్యాధునిక పరికరాలతో నూతన భవనములో శ్రీరక్ష హాస్పిటల్ ను ప్రారంభిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

విశిష్ట అతిథులు :
శ్రీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు
శ్రీమతి పునుకొల్లు నీరజ, ఖమ్మం నగర మేయర్
శ్రీమతి డా॥ మాలతి, DM & HO, ఖమ్మం
శ్రీ వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు
శ్రీ బలభద్ర రాజమౌళి, డైరెక్టర్, సమాచార శాఖ, హైద్రాబాద్
డా॥ బొల్లికొండ శ్రీనివాసరావు, MS (Ortho), IMA, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు

24 ADVANCED EMERGENCY CARE



Dr. G. VENKATESWARLU (GV)
MBBS, DA, MD (Emergency Medicine)
Trained at Harvard Medical School, Boston, USA
Managing Director

ఈ శుభ సమయాన అందరూ ఆహ్వానితులే...

# ముంచేనా.. తేల్చేనా?

(మొదటి పేజీ తరువాయి..)

అయితే మరికొందరికి మాత్రం కాసులు కురిపిస్తుందనే చెప్పాలి... కాయ్ రాజా కాయ్... అంటూ బెట్టింగ్‌ల జోరు కొనసాగుతోంది. అసలు మునుగోడు ఎన్నికలు భారీ కాస్ట్‌లీగా మారాయనే చెప్పాలి. ఒక్కో ఓటుకు వేలల్లో ఇచ్చి మరి కొనుకున్నట్లు తెలిసింది. అయితే ఇప్పుడు ఎన్నికల ఫలితాలపై అందరి చూపు పడింది. ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తాడే ముంచే అంచనాలు వేసుకొని మరీ బెట్టింగ్‌లలో కోట్ల రూపాయలు పెట్టి మరి ఫలితాలపై ఆసక్తిగా చూస్తున్నారు. తెలంగాణలో జరిగిన ఉప ఎన్నిక పలితాలపై ఆంధ్రాలో జోరుగా బెట్టింగ్ సాగుతున్నట్లు తెలుస్తోంది. కోట్లలోనే బెట్టింగ్ సాగుతున్నట్లు పలువురు చెప్తున్నారు. కోట్లరూపాయల్లో బెట్టింగ్‌లు సాగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మునుగోడుపైనే మూడు పార్టీల భవితవ్యం తేలనుందని, తెలంగాణ దశ దిశను మార్చేలా ఈ ఫలితం ఉండనుందని పలువురు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

### కాయ్ రాజా... కాయ్...

'రావాలమ్మా రావాలి... మంచితరుణం మించినా దొరకదు... రావాలమ్మా రావాలి.. కాయ్ రాజా కాయ్... ఒకటికి రెండు... రెండుకు నాలుగు... నాలుగుకు ఎనిమిది... ఇలా పెరుగుతూనే ఉంటుంది... రండి బాబు రండి... అంటూ మనం జాతరలో తరచుగా వింటూనే ఉంటాం. కొంతమంది బెట్టింగ్‌లు కాయడం చూస్తుంటాం. తమ అభిమాన నటుడు, నటి ఫోటోలపై డబ్బులు పెట్టి డబ్బా నుంచి వచ్చిన నంబర్లలో తమ నంబర్ కలిస్తే వారు పెట్టిన డబ్బులకు రెట్టింపులో డబ్బులు ఇస్తారు. అలా ఇప్పుడు మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలపై పడింది. ఎన్నికలు కాస్ట్‌లీగా రూ.500 కోట్లు ఖర్చు అయితే... అంతే కాస్ట్‌లీగా రూ.వెయ్యి కోట్లలో బెట్టింగ్‌లు సాగుతున్నట్లు తెలుస్తోంది. చాలా మంది ఇప్పుడు మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలపై పడ్డారు.

### కుబేరుడెవడు... కుచేలుడెవడు...

మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలపై ఇప్పుడు కోట్లలో బెట్టింగ్ నడుస్తున్న విషయం అందరికీ తెలిసిందే. కానీ తెల్లవారితే కుబేరుడు ఎవడో... కుచేలుడు ఎవడో తేలనుంది. కోట్లలో బెట్టింగ్‌లు పెట్టిన వారిలో ఎవరు మునుగుతారో... ఎవరు తేలుతారో అని ఇప్పుడందరూ ఎన్నికల ఫలితాల కంటే బెట్టింగ్‌లో ఎవరు గెలుస్తారని ఆసక్తిగా తిలకిస్తున్నారు. అసలు తెలంగాణలో జరిగిన ఉప ఎన్నిక ఫలితాలపై ఆంధ్రాలో బెట్టింగ్‌ల జోరు సాగడంపై పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణలోని కొంత మంది ఆంధ్రాలోని తమకు తెలిసిన వారితో ఈ బెట్టింగ్‌లు నడుపుతున్నారా అనేది తేలాల్సి ఉంది. అసలు ఫలితాలు వచ్చిన తరువాత ఈ బెట్టింగ్‌లు ఎలాంటి మారణకాండకు దారితీస్తాయోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బెట్టింగ్‌లో కోట్లలో మునిగిన వారు దాడికి పాల్పడే ప్రమాదం కూడా లేకపోలేదు.

### తెలంగాణలో జరిగే ఎన్నికలపై ఆంధ్రాలో బెట్టింగ్‌లు

మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలపై ఇప్పుడు కోట్ల రూపాయల్లో బెట్టింగ్‌లు నడుస్తున్నాయి. తెలంగాణలో కంటే ఆంధ్రాలో బెట్టింగ్ విపరీతంగా బెట్టింగ్ సాగుతోంది. ఆంధ్రాలోని తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, జంగారెడ్డి గూడెం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాల్లో ఈ బెట్టింగ్‌ల జోరు ఊపందుకుంది. తెలంగాణలో జరిగే ఉప ఎన్నికలపై ఆంధ్రాలో బెట్టింగ్‌లు సాగడంపై పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. వేలు, లక్షల్లో కాదు ఏకంగా కోట్లలో బెట్టింగ్‌లు నడుస్తున్నాయని విశ్వసనీయ సమాచారం. ఎన్నికలే కాస్ట్‌లీ 500 కోట్లు ఖర్చు చేస్తే బెట్టింగ్‌లు వెయ్యి కోట్లలో ఉన్నాయని పలువురు చెప్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

### పట్టించుకోని అధికారులు...

మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలపై కోట్లల్లో బెట్టింగ్‌లు నడుస్తున్నాయని అధికారులు తెలిసినా కానీ తమకేమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. అసలు ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవడు కోటీశ్వరుడు అవుతాడు... ఎవడు కుచేలుడు అవుతాడో అని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ ఇదంతా తెలిసినా సంబంధిత అధికారులు మాత్రం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో తెలియడం లేదని పలువురు చెప్తున్నారు. ఒక వైపు ఎన్నిక, తరువాత ఫలితాలపై అన్ని రాజకీయ పార్టీలు ఆసక్తిగా చూస్తున్న తరుణంలో మరోవైపు మాత్రం బెట్టింగ్‌లో ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడిపోతారనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. గెలిచిన వాడు పండగ చేసుకుంటే ఓడిపోయిన వాడు పగను పెంచుకొని ఏదైనా దాడికి పాల్పడే ప్రమాదం కూడా లేపోలేదని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల ఫలితాల బెట్టింగ్‌లను నియంత్రించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

# పచ్చబడుతున్న పాలేరు

(మొదటి పేజీ తరువాయి..)

మహబూబాబాద్ జిల్లా నుండి ఆకేరు దాటిన తర్వాత ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం అజ్మీరతండా వద్ద కాల్వ ప్రవేశిస్తుంది. అజ్మీర్‌తండా నుండి దమ్మాయిగూడెం వరకు పనులు వేగంగా నడుస్తున్న ఆతర్వాత కాల్వ పనులు మొదలు పెట్టలేదు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం తక్కువగా ఉందని... భూముల ధర ఎక్కువ ఉన్నాయని రైతులు అడ్డుకోవడంతో కాల్వ పనులు ఆలస్యం అవుతున్నాయి. త్వరితగతిన పనులు పూర్తి చేయాలంటే రైతులను ఒప్పించి కాల్వ పనులు చేయాల్సి ఉంటుంది. సీతారామ కాల్వ పనులు పూర్తి అయితే పాలేరు నియోజకవర్గంలో భకనత రామదాసు సీతారామ ప్రారజెక్టుతో మరో కోనసీమగా పాలేరు ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే ఎస్ఆర్ఎస్పి భక్త దామదాసు నీటితో నియోజకవర్గంలోని అన్ని చెరువులు నిండుకుండల్ల ఉన్నాయి. నియోజకవర్గంలో వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. రైతులు సీతారామ కాల్వ పనులకు అడ్డుపడకుండా రైతులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో
# సాధారణ ప్రసవాలు పెంచాలి

### వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

నిత్యం ప్రభుత్వాసుపత్రులకు నిరుపేదలు ఎక్కువ శాతం వస్తుంటారని వైద్యాధికారులు సాధారణ ప్రసవాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు ఆరోగ్య పరిస్థితులను బట్టి సాధారణ ప్రసవానికే ప్రాధాన్యత ఇవ్వాలని అవకాశం లేకపోతే సి సెక్షన్ చేపట్టాలని అంతేకాని ఆపరేషన్లతో కాన్పులు చేయవద్దని సూచించారు. మొదటి కాన్పులు ప్రభుత్వాసుపత్రిలో వంద శాతం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో 'హెచ్ఎం'

**ఐనవోలు, ప్రభాతవార్త**

బడి పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి సక్రమ మార్గంలో ఉంచే గురువు తన బాధ్యతను మరిచి తరగతి గదిలోనే ఓ హెచ్ఎం దర్జాగా నిద్రిస్తున్నాడు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను స్థానిక ప్రజాప్రతినిధులు తల్లిదండ్రుల సహకారంతో పునః ప్రారంభించుకొని ఉత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా గుర్తింపు పొందింది. అలాంటి పాఠశాలలో తల్లిదండ్రుల ఆశయాలకు భంగం కల్గించే విధంగా హెచ్ఎం ప్రతాప్‌రత్నకు మార్ వ్యవహరిస్తున్నారని ఎస్ఎంసి కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

బాధ్యత గల హెచ్ఎం నిద్రపోవడం పట్ల తమ పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు, పాఠశాల యజమాన్య కమిటీ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. హెచ్ఎం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పాఠశాల మళ్లీ మొదటికి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## క్రీడామైదాన పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:**

గ్రామాలలోని యువత, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచి క్రీడానైపుణ్యాలను పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడామైదాన పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రభుత్వలక్ష్యానికి సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం మండల పరిధి ముల్కనూరు పంచాయితీ గుంపెళ్ళగూడెం గ్రామంలోని క్రీడామైదానాన్ని, నర్సరీని సర్పంచ్ వట్టం జానకిరాణి, మండల అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు క్రీడామైదానం పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేసి క్రీడాకారులకు వినియోగంలోకి తేవాలన్నారు. నర్సరీ పనులను మొక్కల పెంపకం విధానాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సయ్యద్ సలీం, తహశీల్దార్ ఈ.రాము, ఎంపిడిఓ రవీందర్, ఏపిఓ సజన్‌స్వరూప్, సర్వేయర్ వెంకన్న, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో ప్రాథమిక రైతుసేవా సహకారసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నీర్మాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల సౌకర్యార్థం అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అందులో భాగంగానే 40వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చిన మహానుభావుడు కేసీఆర్ అని రైతులకు 24గంటల ఉచిత కరెంటు, రైతువేదిక, రైతుబంధు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మండలంలోని సింగరాజుపల్లి నుంచి జీడికల్ వరకు డబుల్‌రోడ్డు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీసీవో కిరణ్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, జడ్పీటీసీ పల్లాభార్గవి సుందర్ రాంరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# 18సం.రాలు నిండినవారు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనవరి 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన వారందరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈనెల 9వ తేదీన అన్ని రాజకీయ పార్టీలకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, డీవీడీ, పెన్‌డ్రాఫ్ట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, క్రిష్ణవేణి, తహసీల్దార్లు రవీందర్, శ్రీనివాస్‌లతో కలిసి ఎన్నికల గోదాంను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఎన్నికల పర్యవేక్షకులుపి.శ్రీనివాస్, డీటీ శంకర్, వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.



# అయ్యప్ప, భవాని, హనుమాన్ స్వాములకు బిక్ష



కల్లూరు, నవంబర్ 05, ప్రభాతవార్త

కల్లూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో శనివారం అయ్యప్పస్వాములకు, భవాని స్వాములకు, హనుమాన్ భక్తులకు బిక్ష (అన్నదాన) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ అయ్యప్ప, భవాని స్వాములకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భవానీ స్వాములు, హనుమాన్ స్వాములు, స్థానిక, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కల్లూరు, నవంబర్ 05, ప్రభాతవార్త

కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం న్యాయచైతన్య సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి సీనియర్ సివిల్ మెజిస్ట్రేట్ షేక్ ఆయేషా సరీనా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక న్యాయ విధుల గురించి వివరించారు. బాలికలకు ఉన్నటువంటి ప్రత్యేకమైన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఫోక్సో చట్టం గురించి వివరించారు. తమ సమస్యలను చెప్పుకోలేని సందర్భంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ఏర్పాటు చేసుకోవచ్చుని తెలిపారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థినిలు సెల్‌ఫోన్స్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమానంతరం మెజిస్ట్రేట్‌ను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, మెమోంటో అందజేశారు. ఈ




కార్యక్రమంలో కల్లూరు ఎస్సై కొండలరావు, సీనియర్ న్యాయవాదులు రామ నర్సింహారావు, వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పీఓ షేక్ అతహర్ అలీ, దారా ప్రమీల, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బుడ్డగూడెం గ్రామంలో మరోసారి పోడు రైతులు ఆందోళన





బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని సొంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బుడ్డగూడెం గ్రామంలో గత నేల 31వ తేది అటవీశాఖ అధికారులకు, పోడు రైతులకు మధ్య జరిగిన పొడురగడ తెలిసిందే. శనివారం మరోసారి పోడు రైతులు తమకు పట్టాలు మంజూరు చేయాలని ఆందోళన చేపట్టారు. అటవీశాఖ అధికారులు ఒక్కసారిగా భారీ మొత్తంలో లాక్కొని ఇతరులకు ఇచ్చారని, పోడు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులకు రైతులకు మధ్య ఇటువంటి ఉద్రిక్త వాతావరణం తలెత్తకుండా కలెక్టర్ అనుదీప్ అదేశాల మేరక సోంపల్లి పంచాయతీ బీట్ పరిధలో 144 సెక్షన్ అమలు అయ్యేలా తహాసీల్దార్ భగవాన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. పాల్వంచ సీఐ నాగరాజు, యస్ఐ సంతోష్, రమణారెడ్డిలు పర్యవేక్షిస్తున్నారు.

# విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

## -క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు, సోలార్ లైట్ల పంపిణీ-యస్.పి. . వినిత్

చర్ల, ప్రభాతవార్త:

మారుమూల గ్రామాల్లో నివసించే క్రీడాకారుల్లో అపారమైన క్రీడా నైపుణ్యం దాగి ఉందని వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు దఫాలుగా పోటీలు నిర్వహించం అని అన్నారు. ఇదే సమయంలో ఎందరో క్రీడాకారులకు సరైన క్రీడా సామగ్రి లేకపోవడంతో క్రీడల్లో రాణించలేక పోతున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి వారిని ప్రోత్సహించేందుకు వాలీబాల్ కిట్లు క్రికెట్ కిట్లను అందించం అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో క్రీడాకారులకు కొదవలేదని వారు అపారమైన ప్రతిభ కలిగిఉన్నారని అన్నారు. ఇటీవక టార్గెట్ బాల్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆ క్రీడాకారులకు స్థానిక పోలీసులు సిఐ అశోక్, యస్ఐలు రాజువర్మ, వెంకటప్పయ్య



క్రీడా ప్రాంగణం ఏర్పాటు చెయ్యనున్నామని తెలిపారు. కానిస్టేబుల్, ఎస్ఐ పరిక్షలకు ఉచిత శిక్షత ఇవనున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన సామాగ్రిని పోలీస్ శాఖ అరుపున తోడ్పాటును అందించారని తెలిసిందిని ఈ సందర్భంగా వారిని అబినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుమూల గ్రామాలలో నివసించే ఆదివాసీలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ శాఖ సిద్దంగా ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని, యుక్త వయస్సులో అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటు చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. మొదట సిఐ అశోక్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల కోసం పోలీస్ శాఖ నేతృత్వంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించమని అన్నారు. త్వరలో



సమకూరుస్తామని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు 41 వాలీబాల్ కిట్లను, సోలార్ లైట్లను పంపినీ చేసారు. ఆ కార్యక్రమంలో ఓయస్ డి.సాయి మనోహర్, ఏయస్ పి.రోహిత్‌రాజ్, ఎస్ఐలు రాజువర్మ, సిఆర్‌పియష్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కార్డెన్ సెర్చ్‌లో పట్టుబడ్డ వాహనాలు

### 53 ద్విచక్ర, 2 ఆటోలు సీజ్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందులో పోలీసులు శనివారం ఉదయం పట్టణంలోని 14. 15 వార్డులలో కార్డెన్ సెర్చ్‌ను ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఇల్లెందు సిఐ రాజు తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో ఎటువంటి పత్రాలు లేనటువంటి 53 ద్విచక్రవాహనాలను, 2 ఆటోలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. శనివారం ఉదయం సుమారు ఇద్దరు ఎస్సైలులతో కలిపి మొత్తం 50 మందికి పైగా పోలీసులందరం విస్తృతంగా తనిఖీలను నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా సరే సరైన వాహన కాగితాలు లేకుంటే వెంటనే వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. అదే విధంగా పట్టణంలో ఎక్కడైనా వాహనాలు తారాసపడినా, అనుమానిత వ్యక్తులు సంచరించినట్లు కనబడ్డా వెంటనే పోలీసులకు సమాచారంను అందించాలని సూచించారు.

## నర్సింగ్ విద్యార్థినికి ఆర్థికసాయం



అశ్వాపురం,నవంబర్05,ప్రభాతవార్త.

అమెర్దా పంచాయితీలోని పాయం శ్రీరాములు,పార్వతిల కూతురు సరిత మణుగూరులో ఎంపీహెచ్‌డబ్ల్యు నర్సింగ్ కోర్స్ చదువుతోంది.ఆర్థిక ఇబ్బందులవలన బస్సు పాస్ సౌకర్యంకొరకు అశ్వాపురం జిల్లా పరిషత్ పాఠశాల 1985-86బ్యాచ్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా స్పందించిన వారు 1000రూపాయల నగదు, నోటు పుస్తకాలను అందజేసి,ప్రతినెల బస్ పాస్ ఖర్చులను ట్రస్ట్ ద్వారా అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన నామ కృష్ణకుమారి,వైస్ చైర్మన్ తుళ్ళూరి ప్రకాష్,సత్యావతి,జాయింట్ సెక్రటరీ ఎం సతీష్,ప్రధాన కార్యదర్శి సత్యప్రకాష్,కోశాధికారి నంబూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఖానాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెని వారి ఫర్టిలైజర్ షాపును నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదగాలని ఎఫ్‌టివో భవిష్యత్ విధి విధానాలను సంఘ సభ్యులతో చర్చించారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కేసిఆర్ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్, మహాలక్ష్మివెంకటరామ్‌నర్సయ్య, ది పూర్ణచందర్, నడిపెల్లి రాజేశ్వర్‌రావు, పూర్ణచందర్ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ ం

**ములకలపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** భారత కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920 అక్టోబర్ 31న ఆవిర్భావం చెంది 103ఏళ్ళు కల్గిన ఏకైక ఘనమైన పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దక్కిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. ములకలపల్లి, రాజుపేట, పూసుగూడెం, జగన్నాథపురంలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ...కార్మికవర్గ అభివృద్ధి కోసం అనేక చట్టాలు 44 లేబర్ కోడ్‌లు సాధించి, కార్మిక ఉద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందని లాలలజపతిరాయ్, జవహార్‌లాల్ నెహ్రూ, వీవీ గిరి, ఇంద్రజిత్ గుప్త లాంటి ఉద్దంతులు ఏఐటీయూసీకి నాయకులుగా ఉన్నారని అన్నారు. పోరాటాల ద్వారా పరిశ్రమలు, బ్యాంక్స్, జాతీయ కరణ చెయ్యగా 70ఏళ్ళు కాపాడిన ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడి దారులకు అమ్మకాలు చేస్తున్నరని విమర్శలు చేశారు.




# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా నలుగురు డాక్టర్లను ప్రభుత్వంతో మాట్లాడి కేటాయించినందుకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకి మండల ప్రజల తరుపున బూర్గంపహాడ్ మండల జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలయజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య, విద్యారంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వైద్య ఆరోగ్య, విద్య రంగానికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫ్ రేగా కాంతారావు సహకారంతో ప్రజలకు ప్రభుత్వ వైద్యం తీసుకురావడంతో పాటు రాబోయే రోజుల్లో



మరిన్ని ఆస్పత్రులు నిర్మాణం జరుపుకునేలా కృషి చేస్తున్నారన్నారు. కరోనా విపత్కర సమయంలో వైద్యులు పారామెడికల్ సిబ్బంది అందించిన సేవలు మరువలేనివి అన్నారు. బూర్గంపహాడ్ మండల ప్రజలకు అవసరమయ్యే వైద్య సేవలు, జనరల్ ఫిర్డో తెరిపి, షుగర్ డాక్టర్, దంత వైద్యుడు, ప్రస్తుతం అందుబాటులో ఆన్నారని, వీరుతో పాటు అదనంగా నలుగురు డాక్టర్లను కేటాయించారని అన్నారు. 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే వారికి భోజన సదుపాయం కూడా ఉన్నట్లు తెలిపారు. వారితో పాటు వారి బంధువులకు కూడా అందజేస్తున్నామన్నారు. మండల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లమాతగా మార్పులకు శ్రీకారం చుట్టి పేర్కొన్నారు. దేశంలోనే అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ లక్ష్మమని అన్నారు. వైద్య రంగానికి సీఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయిస్తూ ప్రాథమిక కల్పిస్తున్నారని గుర్తు చేశారు. నిరుపేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఆస్పత్రి కార్పొరేట్ ఆస్పత్రులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండలం ధ్రాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, యూత్ అధ్యక్షులు గోనెల నాని, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు సోహెల్ పాషా, మండల మైనారటీ అధ్యక్షులు సాదిక్ పాషా, మాజీ జెడ్పిటిసి భూపల్లె నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి, వార్డ్ మెంబర్ సౌకత్ అలీ, తోకలు సతీష్, యువజన నాయకులు కన్నపల్లి సతీష్, చకామురి సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో న్యాయ అవగాహన సదస్సు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కేపీడి వరరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ఎం.నీలిమ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ జడ్జి, పట్టణ సీఐ పి.నారా రాజు రెడ్డి పాల్గొన్నారు. ఎం.నీలిమ మాట్లాడుతూ.. నేటి యువత ఆన్లైన్లో చెడు స్నేహాలకు వ్యసనాలకు గురై తమ చక్కటి భవిష్యత్తుని పాడు చేసుకుని చున్నారు. కాబట్టి తల్లిదండ్రులకు చెడ్డ పేరు రాకుండా వారి విలువలను పెంచే విధంగా మీ ప్రవర్తన పెంచుకోవాలని సూచించారు. సిఐ మాట్లాడుతూ.. చట్టం ప్రకారం ప్రతి పౌరుడు నడుచుకోవాలని చట్టం మీరితే శిక్ష అనుభవించవలసి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు చట్టాలను తెలుసుకోవాలి. న్యాయం కోసం, పోలీసు వారి అవసరం కొరకు 100కి డయల్ చేసినట్లయితే పోలీస్ సిబ్బంది మీ దగ్గరకు వచ్చి సహాయం చేస్తారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ డి.సంధ్య, ఎం.వి.రమణ, వై.జగదీష్, ఎన్ఎస్ఎస్పిఓ పి.ఆనంద్బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పైలీరియా వ్యాది గ్రామస్థులకు కిట్లు పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మోరంపల్లి మండలం మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం పైలేరియా నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్య క్రమాలతో పాటు పైలేరియా వ్యాదిగ్రస్తులకు, డయేరియా వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పెన్షన్లు అందిస్తున్నారని తెలియజేశారు. వ్యాధిగ్రస్తులకు కావలసిన మెడికల్ కిట్లను బూర్గంపహాడ్ మండలం జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా అందజేశారు. వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మీద ప్రత్యేక దృష్టి పెడుతుంది అని వివరించారు. వైధ్యాధికారి డాక్టర్ స్పందన, ఎంపిహెచ్ఎస్ బివివి రమణమూర్తి, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు పోలీస్ ప్రసాద్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీకాలేజీ భద్రాచలంలో యూనివర్సిటీ, జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సెలక్ట్ అయిన క్రీడాకారులకు ఫ్రెండ్లీ పోలీస్ ప్రసాద్ భద్రాచలం టౌన్ కానిస్టేబుల్ తన వంతుగా రూ.5వేలను క్రీడాకారుల క్రీడాదుస్తుల నిమిత్తం అందజేశారు. వారి సహృదయకు, స్పోర్ట్స్కు ప్రోత్సాహం గాను క్రీడాకారులు చాలా సంతోషపడ్డారు. పోలీసు ప్రసాద్ యువత రేపటి భవితకు చక్కటి మార్గ నిర్దేశకులు కావాలని, క్రీడాకారుల భద్రాద్రికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ పిల్లలచే చక్కటి కార్యక్రమాలు చేయిస్తున్నారని కొనియాడారు. అవకాశం కల్పించినందుకు ప్రిన్సిపాల్కు ధన్యవాదాలు తెలియజేశారు. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మనీషా, క్రీడాకారులు పాల్గొన్నారు.

## టిడీ టీకాలపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



నవంబర్ 7వ తేదీ నుండి 19వ తేదీ వరకు విద్యార్థులకు వేసే టీడీ టీకాలపై నర్సాపురం పీహెచ్సీలో వైద్యసిబ్బందికి శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. నర్సాపురం పీహెచ్సీ వైద్యాధికారి డా.చైతన్య సిబ్బందితో మాట్లాడుతూ .. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టీడీ వ్యాక్సినేషన్ జరపాలని, అందుకు విద్యార్థుల యొక్క జాబితాను ముందుగానే తయారు చేసి తమ వద్ద ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. వ్యాక్సిన్ వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. ఏఈఎఫ్ఐ కిట్లును దగ్గర ఉంచుకోవాలని, వ్యాక్సినేషన్ వేసిన తరువాత 30 నిమిషాల అబ్జర్వేషన్ చేయాలని సిబ్బందికి తెలిపారు. ప్రతి ఉపకేంద్రంలో గర్భిణీ స్త్రీలను 12 వారాలలోపు నమోదు చేయాలని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.వీ.రాంబాయ్, రమణమ్మ, హెచ్.ఎస్.వెంకటేశ్వర్లు, హెల్త్అసిస్టెంట్లు టి.బాబురావు, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో నూతన వైద్యుల నియామకంపై హర్షం

-గోపిరెడ్డి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రి నందు కొత్తగా నియమించినబడి నలుగురు వైద్యులు శనివారం విధుల్లో చేరారు. ప్రజల అవసరాల దృష్ట్యా నూతన వైద్యుల నియామకంపై టిఆర్ఎస్పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇదే విషయమై శనివారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే రేగా కాంతారావుకి, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్రావుకి బూర్గంపహాడ్ మండల ప్రజలు రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు. మండలంలో ప్రజల ఆరోగ్య అవసరాల రిత్య నలుగురు ప్రత్యేక వైద్యులను నియమించడంతో మండల కేంద్రంలోని వైద్యశాలకు నూతన గల సంతరించుకుంది. కార్పొరేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు నిత్యం అందుబాటులో ఉండి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని వైద్యులను కోరారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న రేగా కాంతారావు రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని తెలిపారు.

## లక్ష్మీనగరంలో ఉచిత వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఈ నెల 7వ తేదీన మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో వికాస తరంగణి, లయన్స్ క్లబ్, ఆయుష్ష డిపార్టుమెంట్ సంయుక్త ఆద్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద, హోమియా, యునాని, వైద్యఅదికారులచే ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ శిభిరంలో వివిద రకాలైన మోకాళ్ళ నొప్పులు, కాళ్లవాతం, మూత్రపిండం సమస్య, తుమ్ములు, దగ్గులు, ఆయాసం, ఉబ్బసం, స్త్రీలకు సంబంధించిన వ్యాదులపై ఉచిత పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందిస్తామని నిర్వహకులు తెలిపారు. మండలంలో ఉన్న ప్రజలు ఈ వైద్యశిభిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా.వెంకటేశ్వరరావు, డా.రాజేష్, వికాస తరంగిణి అద్యక్షురాలు కమల రాజశేఖర్, రంగారెడ్డి, వెంకటా చార్యులు, రాజాగోపాలాచార్యులు, తదితరులు పాల్గొంటారని, ఉదయం 9 గంటల నుండి ఉచిత వైద్యశిభిరం ప్రారంభమవుతుందని వారు తెలిపారు.

## సీనియర్ పాస్టర్ డా.నాగేందర్రాజ్కు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామంలో ఉన్న హోళీ హోసన్న ప్రార్ధనమందిరంలో సీనియర్ పాస్టర్ రెవరెండ్ డా.నాగేందర్రాజును దుమ్ముగూడెం మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ సంఘం శనివారం ఘనంగా సన్మానించారు. ఆ సంఘ సమావేశం పెద్దనల్లబెల్లి గ్రామంలో జరిగింది. మండల అద్యక్షులు డానియేలు, ఉబ్బా యోషన్, సంఘ సభ్యులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీసీఎం వ్యాన్ను ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

బూర్గంపహాడ ప్రభాతవార్త:



మండల పరిధిలోని మొరంపల్లి బంజర చెక్పోస్ట్ వద్ద డీసీఎం వ్యాన్ ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణ సాగర్ హాస్టల్లో నైట్ వాచ్మెన్గా పనిచేస్తున్న రాఘవులు అనే వ్యక్తి తన స్వస్థలమైన ఇల్లందు నుండి కృష్ణ సాగర్కు బైక్పై వస్తున్న క్రమంలో మొరంపల్లి బంజర నుండి పాల్వంచ మీదుగా వెళ్తున్న డీసీఎం వ్యాన్ చెక్పోస్ట్ వద్ద ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి : సీఐటీయు

**మధిర, నవంబర్ 5, ప్రభాతవార్త :** కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను రద్దు చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు శనివారం డిమాండ్ చేశారు. మధిర బోడేపూడి భవనం నందు సీఐటీయు పట్టణ, మండల మహాసభ పడకంటి మురళి, స్వజనల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను 4కోడ్లుగా తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించే విధంగా చూస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అన్నింటిని ప్రైవేట్ వ్యక్తులకు కారుచౌకగా అమ్మేస్తుందని, భవిష్యతునత తరాలకు ప్రభుత్వ ఉద్యోగులు అందని ద్రాక్షలాగా మారుతుందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను



కాపాడాలని, కనీసవేతనం చట్టాన్ని అమలు పర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలని, పని గంటలను తగ్గించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కార్మికుల హక్కులను కాపాడుకోవటానికి కార్మికులు అందరూ ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. సీఐటీయు జిల్లా అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ.... హమాలీలకు సంక్షేమ బోర్డునడ ఏర్పాటు చేయాలని, యాభై(50) సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన వర్కర్స్, ఆర్డబ్ల్యుఎస్ వర్కర్స్ లాంటి వారికి కనీస వేతన సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు శీలం నర్సింహారావు, ఐద్వా జిల్లా నాయకులు మండవ ఫణీంద్రకుమారి, రైతు సంఘం జిల్లా నాయకులు మంద సైదులు, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, హమాలీలు, బిల్డింగ్ వర్కర్స్, ఆర్టీసీ, సెంట్రింగ్, తదితర కార్మిక మహాసభల్లో పాల్గొన్నారు.

**– నూతన కమిటీ ఎన్నిక..**

సీఐటీయు మధిర మండల నూతన కమిటీని 14మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయు మండల కన్వీనర్గా పడకంటి మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రయాణీకులకు మెరుగైన సేవలందించేందుకు కృషి : ఆర్టీసీ డీఎం

**మధిర, నవంబర్ 5, ప్రభాతవార్త :** ఆర్టీసీ మధిర డిపో పరిధిలో ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని డీఎం ఎస్ దేవదానం శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి పలువురు వివిధ ప్రాంతాల నుంచి సర్వీస్లను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతం మధిర నుండి ఖమ్మం వరకు ప్రతి 30నిమిషాలకు ఒక ఆర్టీనరీ బస్సు, ప్రతి 30నిమిషాలకు ఒక ఎక్స్ప్రెస్ బస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మధిర నుండి విజయవాడకు ప్రస్తుతం మధిర నుండి ఎర్రుపాలెం, కంచికచర్ల రూట్ నందు రోడ్డు రిపేర్ పనులు నడుస్తున్నందున మధిర నుంచి నందిగామ, కంచికచర్ల, విజయవాడకు ప్రతి గంటకు బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రయాణీకులు సురక్షిత ప్రయాణానికి ఆటోలలో కాకుండా బస్సులలో ప్రయాణించాలని డిపో మేనేజర్ కోరారు. మధిర నుండి దూరప్రాంతాలకు స్లీపర్ కోచ్ బస్సులు ఏర్పాటుకుగాను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు డీఎం తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా పంచారామలు, అన్నవరం, శబరిమలకు వెళ్ళు కనీసం 40మంది భక్తులు కోరితే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రయాణీకులు, భక్తులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిపో అభివృద్ధికి ప్రయాణీకులు తమ వంతు సహకారం అందిస్తూ అందినూతన అందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించి తమ వంతు సహకారం అందించవల్సిందిగా డీఎం కోరారు.

## ధనుర్వాతం డిప్తీరియా రాకుండా పిల్లలకు వ్యాక్సినేషన్

**బోనకల్, నవంబర్ 5, ప్రభాతవార్త :** పిల్లలకు ధనుర్వాతం, డిప్తీరియా వ్యాధులు రాకుండా టీకా పంపిణీ కార్యక్రమంపై శనివారం బోనకల్ ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల టాస్క్ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి తాటికొండ శ్రీకాంత్ మాట్లాడుతూ... జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7వ తేదీన 10 నుంచి 16సంవత్సరాలు వయస్సు అంటే 5వ తరగతి, 10వ తరగతి చదివే పిల్లలు ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రావు రాధిక, ఎంపీడీవో వేణుమాదవ్, ఎస్సై తేజావత్ కవిత




తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి తోటలలో నల్ల తామర పురుగుల నివారణకు చర్యలను చేపట్టండి

**-సస్యరక్షణ చర్యలతో పంట రక్షణ- రైతులు విచ్చలవిడిగా మందులు పిచికారి చేయవద్దు- బయో మందులు వాడవద్దు**

**కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:** మిర్చితోటలలో నల్ల తామర పురుగుల నివారణకు రైతులు ముందు జాగ్రత్త చర్యలను చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి కోరారు.కామేపల్లిలో మిరప తోటలలో నల్లతామర పురుగులను క్షేత్రస్థాయి సందర్శనలో శనివారం గుర్తించారు.తామర పురుగు ఇతర తెగుళ్ళ నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.గత సంవత్సరం కూడా తామర పురుగు ఉధృతి వలన రైతులు అవగాహన లేక విచ్చలవిడిగా మందులు పిచికారి చేశారని నల్ల తామర పురుగు నివారణకు ప్రత్యేకంగా మందులు అంటూ ఏమి లేవని అన్నారు.రసం పీల్చే పురుగు మందులు నల్ల తామర పురుగు మీద కూడా పనిచేస్తాయని తెలిపారు.కాని రైతులు కొత్త కొత్త మందులు అని, అవి కాకుండా గుంటూరు వెళ్ళి బయో మందులు తెచ్చుకుని కూడా పిచికారి చేశారని తెలిపారు.నల్లతామర పురుగు రావటానికి కొన్ని కారణాలు ఉన్నాయని విచ్చలవిడిగా బయో మందులు వాడటం వలన నల్ల తామర పురుగు వస్తుందని అన్నారు.చేను గట్టు మీద కలుపు మొక్కలు లేకుండా చేసుకోవాలని, తుత్తూరు బెండ, వయ్యారి భామ మీద ఈ నల్ల తామర





పురుగు ఆవాసం ఏర్పాటు చేసుకుంటుందని,నల్ల తామర పురుగు అప్పుడే ఏర్పడిన పూతలో పిప్పొడి తినటం వలన పరాగా సంపర్కం జరగకపోవటం వలన పూత నుండి కాయలు ఏర్పడవు,గత సంవత్సరం ఒక్కొక్క పూతలో 15 నుండి 20 పురుగులు గమనించటం జరిగింది.నివారణకు రైతులు విచ్చలవిడిగా మందులు పిచికారి చేయవద్దని, బయో మందులు వాడవద్దని,ఒక ఎకరాకు 25 నుండి 30 నీలి రంగు జిగురు అట్టలు సామూహికంగా మిరప మొక్కకు ఒక అడుగు ఎత్తులో పెట్టుకోవాలని, దీని వలన నల్ల తామర పురుగు నీలిరంగుకి ఆకర్షణకు వచ్చి దానికి అతుకుంటుందని,వేప నూనె 1500పీపీఎం నీ ఒక లీటర్ నీటికి 3ఎంఎల్/ ఒక లీటర్ నీటికు కలిపి పిచికారి చేసుకోవాలని కోరారు.నల్ల తామర పురుగు ఉధృతిని బట్టి ఆసిటమి ప్రైడ్ 0.2 గ్రాం/లీటర్ లేదా రేజెంట్ 2ఎంఎల్/లీటర్ నీటికి పిచికారి చేయ్యాలని, లేదా స్పెనోసాడ్ 60ఎంఎల్/ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలని, 2,3 మందులు కలిపి కొట్టవద్దని, మిరపలో పొగాకు లద్దె పురుగు నివారణకు థయోడికార్బ్ 1గ్రాం లేదా నోవల్యురాన్ 0.75మిల్లీ లీటరు చొప్పున లేదా ఫ్లూబెండామైడ్ 0.4గ్రాం,మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, మిరపలో కాండం కుళ్ళు నివారణకు 1.5గ్రాం, థయోఫనేట్ మిథైల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ప్రస్తుతం బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది.నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రాం, స్ట్రెప్టోసైక్లిన్ 1గ్రాం/ను 10లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని, మిరపలో అధిక వర్షాలకు వేరు కుళ్ళు సోకినట్లయితే నివారణకు 3గ్రా గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5గ్రా. రిడోమిల్ ఎంజడ్ లీటరు నీటికి కలిపి పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**మధిర టౌన్, నవంబర్ 5, ప్రభాతవార్త :** సీఎల్పీ నేత స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గంలో పేద ప్రజలు పలు వైద్యశాలల్లో చికిత్స చేయించుకొని ఆర్థిక ఇబ్బందులతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు చేసుకోగా మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలివేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్యా, పట్టణ కాంగ్రెస్ నాయకులు రామారావు, మైలవరపు చక్రి పాల్గొన్నారు.

## పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి



**మధిర, నవంబర్ 5, ప్రభాతవార్త :** పిల్లలకు వేసే టీకాలను తప్పనిసరిగా తల్లిదండ్రులు వేయించాలని మండల డెవలప్మెంట్ అధికారి విజయభాస్కర్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శశిధర్లు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల టాస్క్ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారులు మాట్లాడుతూ... జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7వ తేదీ నుండి 10 నుండి 16 సంవత్సరాలు పిల్లలకు ధనర్వాతం, డీప్తీరియా వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఈ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులందరూ ఈ విషయాన్ని గమనించి పిల్లలకు వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్రావు, సీడీపీవో శారద, మధిర మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంపీవో శాస్త్రీ, ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు భాస్కర్రావు, లంక కొండయ్య, మోక్షరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా టీఆర్ఎస్

**ఐనవోలు,ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త కుటుంబానికి టీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.శనివారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన దాసరి నరసింహరెడ్డి ప్రమాదవశాత్తు విద్యుత్షాక్తో మృతి చెందారు.టీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న ఆయనకి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైనరూ.2లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే అరూరి రమేష్ స్వయంగా మృతుడి ఇంటికెళ్లి బాధితురాలికి అందజేశారు.దీంతో బాధితురాలు సీఎం కేసీఆర్,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం అదే గ్రామానికి చెందిన ఐదుగురు కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు రూ.5,00580 విలువ గల చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ జయపాల్రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్రెడ్డి,నాయకులు పల్లకొండ సురేష్,సింగారపు రాజు,ప్రజాప్రతినిధులు ఉన్నారు.




# తెలంగాణలో ప్రతీ ఇంటికి పెద్దకొడుకు సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే

*పాల్వంచ, నవంబర్ 5 - (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఇంటికి పెద్దకొడుకు సీఎం కేసీఆర్ అని, సక్షేమ పథకాలు చేపట్టడంలో ఆయనకు మించిన సీఎం దేశంలోనే లేరని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పాల్వంచలోని పాత ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో 53 మందికి కల్యాణలక్ష్మీ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి



రామలింగం, టీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, ఎస్వీఆర్కే ఆచార్యులు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఈ నెల 25న దివ్యాంగుల కోసం ప్రత్యేక శిబిరం: డీఈవో

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 5 - (ప్రభాతవార్త):*



సమగ్ర శిక్ష తెలంగాణ, ఆలింకో వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన కొత్తగూడెంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. కొత్తగూడెం రైటర్‌బస్తీలోని భవిత కేంద్రంలో ఈ నెల 25వ తేదీన దివ్యాంగుల కోసం ప్రత్యేక శిబిరం ఉంటుందని, ఈశిబిరంలో వైద్యులు దివ్యాంగులను పరీక్షించి ఉపకరణాలు అవసరమైన వారికి ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, సదరం సర్టిఫికెట్‌తో పాటు రెండు ఫోటోలు, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అర్హులని, మరింత సమాచారంకోసం కోఆర్డినేటర్ సైదులు 9848786166 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ఈ నెల 10 నుంచి రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 5 - (ప్రభాతవార్త):*
తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో సెప్టెంబర్/అక్టోబర్ 2022 నెలలో నిర్వహించిన ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్షా ఫలితాలను శనివారం విడుదల చేసినట్లు డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. పరీక్షా ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవాలని, ఎవరైనా అభ్యర్థులు రీకౌంటింగ్ లేదా రీ వెరిఫికేషన్ కోసం ఈ నెల 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ అభ్యర్థులు రీ కౌంటింగ్ కోసం సబ్జెక్టుకు రూ.400, రీ వెరిఫికేషన్ కోసం రూ.1200, పదవ తరగతి అభ్యర్థులు రీ కౌంటింగ్‌కు రూ.350, రీ వెరిఫికేషన్ కోసం రూ.1200 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. మరింత సమాచారం కోసం 8978901764, 8008403530 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## గిరిజనులకు దక్కాల్సిన ఫలాలు సక్రమంగా అందాలి

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 5 - (ప్రభాతవార్త):*
గిరిజనులకు దక్కాల్సిన ఫలాలు సక్రమంగా అందాలని కొత్తగూడెం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు అన్నారు. శనివారం త్రీ ఇంక్లైన్ పంచాయతీలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనులకు అత్యధిక నివసించే ప్రాంతాల్లో వారి భూములపై పూర్తి అధికారం వారికే ఉంటుందని, కానీ కొన్ని ప్రాంతాల్లో ఆ హక్కులను కాలరాస్తూ గిరిజనేతరులు ఆక్రమించడం వల్ల వారు ఆర్థికంగా, మానసికంగా వేదనకు గురవుతున్నారని అన్నారు. గిరిజనులకు ఉన్నటువంటి హక్కులు వారికే చెందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మెంబర్లు మెండు రాజమల్లు, తోట మల్లేశ్వరరావు, ఎండీ సాధిక్‌పాషా, సర్పంచ్ అజ్మీరా మోతి, టూటౌన్ ఎస్సై జువేద బేగం, ఉప సర్పంచ్ ఈశ్వరరావు, కానిస్టేబుల్ శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంస్మరణ సభలు

*ములకలపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త :*




మండల పరిధిలోని ఏనుగప్పయ్యనగర్, ముగరాలగుప్ప గ్రామాల్లో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంస్మరణ సభలు జరిగాయి. ఈ సభల్లో మండల కార్యదర్శి కల్లూరి కిషోర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం పేదప్రజల హక్కుల కోసం పనిచేస్తూ తమ జీవితం కోసం కాకుండా ప్రజల అత్యున్నతమైన వర్గపోరాట సిద్ధాంతం కమ్యూనిజం కోసం దారబోసిన త్యాగధనుల చరిత్ర మహోన్నతమైందన్నారు. దీనిని అందరూ గుర్తుంచుకుని త్యాగాలు, సిద్ధాంతాన్ని ఎత్తిపట్టుకుని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విప్లవోద్యమంలో యల్లన్న, నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, ధర్మన్న, లలితక్క, రామనర్సయ్య ఇలా వేలాది మంది అమరులయ్యారన్నారు. యువజన సంఘం పాల్వంచ డివిజన్ నాయకులు కొర్సా రామకృష్ణ, మడకం బాబూరావు, కీసరి గోపాల్, పాయం రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాల నియామకం కోసం అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**- ధరఖాస్తులను పరిశీలించిన రజాక్**

*కొత్తగూడెం, నవంబర్ 5 - (ప్రభాతవార్త):*



పోలీస్ ఉద్యోగాల నియామకం కోసం శారీరక దారుఢ్య శిక్షణకు ధరఖాస్తులకు సింగరేణి సేవా సమితి ద్వారా ధరఖాస్తులను ఆహ్వానించారు. ఇందులో భాగంగా శనివారం నాడు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని అభ్యర్థుల ధరఖాస్తులను పరిశీలించారు. జీఎం జక్కం రమేష్‌కు ఈ విషయంపై తాను విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారని రజాక్ చెప్పారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక జయశంకర్ గ్రౌండ్‌లో అభ్యర్థులకు 45 రోజుల పాటు ఉచిత శిక్షణ ఉంటుందని చెప్పారు. సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలు, స్థానిక భూనిర్వాసిత, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ నియామక ఉద్యోగాలు సాధించడానికి ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం కో ఆర్డినేటర్ సంగారావు - 9502190113 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ప్రతీ ఒక్కరూ మానవతా దృక్పదంతో ఆదుకోవాలి : ఆనందరావు

*కొత్తగూడెం, నవంబర్ 5 - (ప్రభాతవార్త):*
గత కొంతకాలంగా గుండెజబ్బు వల్ల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఉన్నత వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక సతమతమవుతున్న కొత్తగూడెం బాబుక్యాంప్‌కు చెందిన అలకొండ రాజేష్‌ని ఆదుకోవాలనే సంకల్పంతో కార్పోరేట్ పరిధిలోని ఉద్యోగులు తమవంతు సహాయ సహకారాలు అందించారు. జీఎం పర్సనల్ ఆనందరావు, జీఎం



కుమార్‌రెడ్డిల చేతుల మీదుగా రూ.15 వేల నగదును అందించారు. జబ్బుతో బాధపడుతున్న వ్యక్తికి వైద్య ఖర్చులకు గాను ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్‌లు బీఆర్ దీక్షితులు, కవితా నాయుడు, మద్దెల శివకుమార్, లక్ష్మణ్, విలేఖరులు దుర్గ, శ్రీనివాస్, నర్సింగరావులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీల పోడు భూముల సర్వే వెంటనే చేపట్టాలి

**-అటవీశాఖ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో**

**-సర్వే చేయకపోతే విల్లంభులతో రోడ్డెక్కి నిరసిస్తాం : నరాటి**

*ములకలపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త :*
40 సంవత్సరాలుగా వలస వచ్చి అడవిలో పోడు కొట్టుకుని జీవనం సాగిస్తున్నామని, పోడు భూములకు సర్వే చేయకుండా అధికారులు వ్యవహరించడం సరికాదని సీపీఐ రాష్ట్ర నాయకులు నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం పోడుదారులతో కలిసి ఫారెస్టు కార్యాలయం ఎదుట దమ్మపేట-పాల్వంచ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నరాటి ప్రసాద్



మాట్లాడుతూ వలస ఆదివాసీలకు పట్టాల కోసం సర్వే చేయకపోవడం దుర్మార్గమైన చర్యని అభివర్ణించారు. ఏళ్లకాలంగా ఉంటున్న వారికి పోడు పట్టాలు ఇచ్చి, ఎస్టీ కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆధార్, రేషన్, ఓటరుకార్డులు, ఉపాధికార్డు, పెన్షన్, హాస్టల్‌లో చదువులు, ఉద్యోగాలు ఇస్తున్న ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని గ్రామాల్లో పోడు భూముల సర్వే చేపట్టి హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. పోడు సర్వే చేయకపోతే అవసరమైతే పోడుదారులతో కలిసి విల్లంభులతో రోడ్డెక్కి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో ఈ విషయం తెలుసుకున్న తహశీల్దార్ వీరభద్రం అక్కడకు చేరుకుని పోడుదారులకు సర్వే అధికారులతో సర్వే చేయిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండీ.యూసూఫ్, నరాటి రమేష్, వీరునాయక్, ఇమ్మానియేల్, సత్యం, ముకేష్, సతీష్, వర్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 19 బాలబాలికల జట్టు ఎంపికలు



పాల్వంచ రూరల్, నవంబర్ 5 - ప్రభాతవార్త: ఐటీడీఏ పీవో గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో అండర్ 19 బాలబాలికలకు ఇంటర్ సొసైటీ లీగల్ టోర్నమెంట్‌లో భాగంగా వివిధ క్రీడాంశాలలో ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలను ట్రైబల్ వెల్ఫేర్ డీడీ రమాదేవి ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ఐటీడీఏల నుంచి సుమారుగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో బాలబాలికలకు వేరువేరుగా ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి వీరునాయక్, క్యాంప్ ఇంచార్జి బుగ్గా వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, నగేష్, గోపాల్‌రావు, హరికృష్ణ, బాలరాజు, రాంబాబు, ఆది, రవి, కోచ్‌లు వీరన్న, ప్రసన్నకుమార్, నాగరాజులు పాల్గొన్నారు. ఎంపికైన వారు ఆదివారం నుంచి జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు.

## జోడోయాత్రలో పాల్గొన్న ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెం, నవంబర్ 5 - ప్రభాతవార్త:



రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్‌జోడో యాత్ర అంథోల్‌లో టీపీసీసీ సభ్యుడు ఎడవల్లి కృష్ణ ఎంపీ రాహుల్‌గాంధీతో పాటు పది కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అదే విధంగా మునుడు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం అలుపెరగకుండా రాత్రిపగలు కష్టపడి పనిచేసిన ఇంచార్జిలతో రాహుల్‌గాంధీ ముకాముఖి నిర్వహించారు. వారిని అభినందించారు. మర్రిగూడ మండలంలో శివన్నగూడ ఇంచార్జి, కొత్తగూడెం టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ రాహుల్‌గాంధీని కలిశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రాంరెడ్డి, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, మాజీ శాసనసభ్యులు నరేందర్‌రెడ్డి, నూకల రంగారావు, గులాం మతీన్‌లు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధాశ్రమంలో బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 - ప్రభాతవార్త:



కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇండియన్ గ్యాస్ అధినేత సోమరాజు రాంమోహన్‌రావు సహకారంతో జ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో వృద్దులకు కావాల్సిన పరికరాలు, దోమతెరలు, రగ్గులు, వంద కేజీల బియ్యం, నిత్యావసరాలను అందించారు. కొత్తగూడెం తహసీల్దార్ రామకృష్ణ, కమిషనర్ నవీన్‌కుమార్‌ల చేతుల మీదుగా వీటిని అందించారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. నంతరం రవీందర్ జ్యోతి దంపతులను అభినందించారు. ఈకార్యక్రమంలో లగడపాటి రమేష్‌చంద్, కొదమసింహం పాండురంగాచార్యులు, రజాక్, వికాసతరంగిణి సభ్యులు రమాదేవి, శాబు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## నూతన విద్యా ముసాయిదాను తిప్పికొట్టండి




సుజాతనగర్, నవంబర్ 5 - ప్రభాతవార్త: విద్యారంగాన్ని తిరోగమింపజేసే నూతన విద్యా ముసాయిదాను తిప్పికొట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు లిక్కి బాలరాజు అన్నారు. మండలంలోని వేపలగడ్డ అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో నూతన విద్యావిధానం ఓ పరిశీలన అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ విద్యా విధానం దేశ విద్యారంగానికి ఒక సమగ్రమైన దిక్సూచి లాంటిదని, ఈ దేశ విద్యా వ్యవస్తను కొన్ని మార్గదర్శకాలతో కూడిన ముసాయిదా అవసరమనే భావన 1964లో ఏర్పడిందని అన్నారు. విద్యపై లోతైన అధ్యయనం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాళంగి హరికృష్ణ, జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం, నవీన్, రాంచరణ్‌లు పాల్గొన్నారు.

# పంట రుణాలు ఏడాదిలోపు పునరుద్దరణ చేస్తే 7 శాతం వడ్డీ



పాల్వంచ, నవంబర్ 5 - ప్రభాతవార్త: రైతులు తమ పంటరుణాలను ఏడాదిలోపు పునరుద్దరణ చేసుకుంటే కేవలం ఏడు శాతం మాత్రమే వడ్డీ విధించబడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే వడ్డీ రాయితీలకు అర్హత పొందుతారని ఏపీజీవీబీ బ్యాంకు అధికారులు తెలిపారు. పాల్వంచలోని బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఒక్క సంవత్సరం లోపల పునరుద్దరణ చేసుకోని వారికి 14 శాతం అనగా రెండింతలుగా వడ్డీ విధించబడుతుందని, ఏడాదిలోపల, ఏడాది దాటిన రుణాలు పునరుద్దరణ చేసుకుంటే లాభనష్టాలు కింద పొందుపర్చబడతాయని , ఈ విషయాన్ని రైతులు గమనించాలన్నారు. రైతులు మీ పంట రుణాలు సకాలంలో చెల్లించకపోతే భవిష్యత్తులో మీరు బ్యాంకులో మొండి ఖాతాదారుడిగా మిగిలి పోవడమే కాకుండా మీ సీబిల్ మార్కులు తగ్గి మీకు ఏ బ్యాంకులో కానీ, వ్యాపార సంస్థల్లో కానీ ఇతర రుణాలు పొందే అవకాశం కోల్పో తారని, సకాలంలో రుణాలు చెల్లించాలని, బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వ్యాపార రుణాలు, హౌసింగ్ లోన్లపై వివరించారు.




## పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

పాల్వంచ రూరల్, నవంబర్ 5 - ప్రభాతవార్త:



మండలంలోని ప్రభాత్‌నగర్ పంచాయతీలో జరుగుతున్న క్రీడా ప్రాంగణం పనులను జెడ్పీ సీఈవో విద్యాలత పరిశీలించారు. త్వరిగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సేమీక్షించారు. ఈ నెల 20వ తేదీ వరకు పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపీవో నారాయణ, ఏపీవో రంగా, ఆర్ఐ హచ్చా, ఈసీ పుల్లయ్య పాల్గొన్నారు.

## తొమ్మిది నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 - ప్రభాతవార్త:



మాతాశిశు ఆస్పత్రిలోపనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 9 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ డిమాండ్ చేశారు. రామవరంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడారు. ఆస్పత్రి ప్రారంభం నుంచి పనిచేస్తున్న కార్మికుల వేతనాలు చెల్లించకపోవడం సరికాదని, వారి శ్రమ దోచుకుంటున్న కాంట్రాక్టర్‌పై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫహీం, దాదా, మోతె కృష్ణ, రణధీర్, శివ, విజయ్‌కాంత్‌లు పాల్గొన్నారు.

## క్రీడాప్రాంగణం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

చుంచుపల్లి, నవంబర్ 5 - ప్రభాతవార్త:



మండలంలోని వివిధ పంచాయతీల్లో జరుగుతున్న క్రీడా ప్రాంగణం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలిన జెడ్పీ సీఈవో విద్యాలత అన్నారు. మండలంలోని నందాతండా, వెంకటేశ్వరకాలనీ పంచాయతీలను ఆమె సందర్శించారు. పంచాయతీల్లో జరుగుతున్న క్రీడా ప్రాంగణం పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని, అధికారులు దగ్గరుండి పనులు చేయించాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచుల్లో చిన్నారులు

**- డ్రైవింగ్ లైసెన్సు లేని వాడి చేతికి స్కూల్ బస్సుఅప్పగింత**

**- ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు**

**- నిద్రావస్థలో సంబంధిత అధికారులు**




*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 5 - ప్రభాతవార్త:*

బుడిబుడి అడుగులు వేసే చిన్నారులకు మంచి విద్యాబుద్ధులు రావాలని తల్లిదండ్రులు కాయకష్టం చేసి... ఎంత శ్రమకైనా ఓర్చుకోని తమ పిల్లలను మంచి స్కూళ్లలో చదివిస్తారు తల్లిదండ్రులు. అయితే దూర ప్రాంతాల్లో ఉన్న స్కూళ్లకు వెళ్లేందుకు విద్యార్థుల కోసం ఆయా పాఠశాలల యాజమాన్యాలు బస్సులను నడిపిస్తున్నారు. బస్సుల ద్వారానే పిల్లలను పాఠశాలలకు తరలించి మరలా పాఠశాల సమయం ముగిసిన తరువాత మరలా వారిని ఇళ్లకు సురక్షితంగా పంపిస్తారు.. కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది సీన్. ఎలాంటి అనుభవం లేని వ్యక్తికి... అసలు డ్రైవింగ్ లైసెన్సు లేని వ్యక్తికి స్కూల్ బస్సు స్టీరింగ్ ఇచ్చేశారు. ఇంకేముందు ఎప్పుడు ఏ చెడువార్త వినాల్సి వస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.



**- ప్రమాదపుటంచుల్లో చిన్నారులు...**

మండలంలోని ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం తరపున నడిపిస్తున్న స్కూల్ వ్యాన్ ద్వారానే పిల్లలను పాఠశాలలకు తరలిస్తున్నారు. అయితే సదరు పాఠశాల యాజమాన్యం మాత్రం స్కూల్ నడిపే వ్యక్తికి అనుభవం ఉందా లేదా... అతనికి డ్రైవింగ్ లైసెన్సు ఉందా లేదా అని కూడా చూడకుండానే ఎలాంటి అనుభవం లేని వ్యక్తికి స్టీరింగ్ ఇచ్చేశారు. ప్రతీ రోజు వందల మంది చిన్నారులు ఈ వ్యాన్‌లోనే ప్రయాణిస్తారు. అసలు అనుభవం ఉన్న సీనియర్ డ్రైవర్లు అయితే ఎక్కువ జీతం అడుగుతారని, అనుభవం లేని వారైతే ఎంత ఇస్తే అంత తీసుకుంటారని అనుకున్నారో ఏమో కానీ ఎలాంటి అనుభవం లేని వ్యక్తికి స్టీరింగ్ ఇచ్చేశారు. దీంతో ప్రమాదపుటంచుల్లో చిన్నారులు రోజు ప్రయాణిస్తున్నారంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**- నిద్రావస్థలో సంబంధిత అధికారులు**

వాహనాల కండీషన్ ఎలా ఉంది... ఫిట్‌నెస్ ఉందా లేదా... సరైన పత్రాలు ఉన్నాయా లేవా... అని చూడాల్సిన సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. కొంత మంది అధికారులు వాహనాలు తనిఖీ చేసే సమయంలో, లేదా వెహికిల్ కండీషన్ చూసే సమయంలో మాత్రం ఆయా వాహనాల యజమానుల నుంచి ముడుపులు తీసుకొని గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నారని, దీని వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అనుభవం లేని వ్యక్తి దర్జాగా స్కూల్ వ్యాన్ నడుపుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, అధికారుల తీరు ఇక మారదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ విషయంపై బస్సు నడుపుతున్న వ్యక్తిని విచారించగా... తన తండ్రి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే మా నాన్నకు హెల్త్ బాగోలేకపోవడం వల్ల నేను ఆయన డ్యూటీ చేస్తున్నానని చెప్పాడు. అనంతరం స్కూల్ యాజమాన్యాన్ని వివరణ కోరగా... ఎప్పుడూ వాళ్ల నాన్న డ్యూటీ చేస్తుంటాడు. ఆయన రాని సమయంలోనే ఈ అబ్బాయి వస్తాడు అని స్కూల్ యాజమాన్యం తెలిపింది.

# జిల్లాలో లక్షన్నర మందికి ఆసరా

**-పంపిణీలో మనమే నెంబర్‌వన్**

**-సంక్షేమ పథకాలలో దిక్సూచి**

**-వ్యవసాయానికి నిరంతరం విద్యుత్**

**-రాష్ట్ర రవాణామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

*రఘునాథపాలెం, నవంబర్ 5 ప్రభాతవార్త:*



జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు లక్షన్నర మందికి ఆసరా పించన్లు పంపిణీ చేశామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం రఘునాథపాలెం మండలం వివెంకటయాపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆసరా పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ.. పెన్షన్ల పంపిణీలో మనమే నెంబర్‌వన్‌గా నిలిచామని వివరించారు. వయో పరిమితిని కూడా 65 నుండి 57కు కుదించటం వల్ల కొత్తగా మరో 49వేల మందికి పెన్షన్ల జాబితా చేర్చటం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పెద్ద ఎత్తున ఆసరా అందజేస్తున్నామన్నారు. గతంలో పెన్షన్ అంటే ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవీవిరమణ పొందిన వారికి మాత్రమే ఇవ్వడం తెలుసని, సిఎం కేసీఆర్ హయంలో ఇలాంటి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టి పేదలకు దిక్సూచిగా నిలిచారన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లను అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. నీటి తీరువ లేకుండా ఉచితంగా సాగునీరు, వ్యవసాయానికి 24 గంటలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ వల్లే సాధ్యవడిందన్నారు. సంక్షేమ పథకాలలో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ముందు వరుసలో ఉందని, బీడీ కార్మికులు, చేనేత కార్మికులను ఆదుకున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆధారపడి ఉందన్నారు. అభివృద్ధిలో ఒక్క గ్రామాన్ని కూడా వదలలేదని, మండలంలో ఎక్కడ శోధించిన ప్రతిపక్షాలకు వేలు ఎత్తిచూపే అవకాశం లేకుండా చేసి చూపించామన్నారు. తొలుత ఈ గ్రామంలో రూ. 53 లక్షల వ్యయంతో పూర్తయిన 13 అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావెళ్ళ మాధవి, ఎంపిపి గౌరి, ఎంపిటిసి హనుమంతరావు, ఎండివో రామకృష్ణ, తహశీల్దార్ నరసింహారావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మేయర్ పునుకొల్లు నీరజ, సొసైటీ ఉపాధ్యక్షులు రావెళ్ళ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు వీరునాయక్, నాయకులు జంగాల శ్రీను, తొలపనూరి దానయ్య, రావెళ్ళ వాసు, కాపా భూచక్రం, మాలోతు రమేష్, కుర్రా భాస్కర్‌రావు, మందడపు నరసింహారావు, కుతుంభాక నరేష్, డిఆర్‌డివో విద్యాచందన, ఆత్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ మంగమ్మ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాలకు ఓదార్పు

*రఘునాథపాలెం, నవంబర్ 5 ప్రభాతవార్త:*



వివెంకటాయపాలెం గ్రామానికి చెందిన తెరాస నాయకులు మాలోతు రామకృష్ణ మృతి పట్ల రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం కుటుంబాన్ని సందర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాలోత్ రమేష్, అజ్మీర వీరూనాయక్, కాపా భూచక్రం, మందడపు నరసింహారావు, రావెళ్ళ శ్రీనివాసరావు, తొలపనూరి దానయ్య, ఈర్య, జంగాల శ్రీను పాల్గొన్నారు.

## ఉచిత చేపల విడుదల

# పారదర్శకంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

*ఖమ్మం, నవంబర్ 5 ప్రభాతవార్త:*



సమీకృత చేపల అభివృద్ధి పథకం క్రింద జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లలో ఉచిత చేపల విడుదల పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో అధికారులతో పథక అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1129 చెరువులు, నాలుగు రిజర్వాయర్లలో 362.17 లక్షల చేప పిల్లల విడుదల చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 475 చెరువుల్లో 12551526 చేప పిల్లల విడుదల జరగనున్నట్లు ఆయన అన్నారు. చేపలు పట్టడం సొసైటీ సభ్యులు మాత్రమే చేయాలని, మధ్య దళారులకు అప్పగించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సొసైటీ డిపాజిట్లకు సొసైటీ ఖాతా ఉండాలని, ప్రతి లావాదేవీ ఖాతా ద్వారానే చేపట్టాలని ఆయన అన్నారు. ప్రతి పైసాకు జవాబుదారీ తనం ఉండాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేపల స్టాకింగ్ సమయంఓ చేపల సైజు, సంఖ్య, విడుదల చేస్తున్న వీడియోలను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, జడ్పీ సీఈఓ వివి అప్పారావు, డిపివో హరిప్రసాద్, జిల్లా మత్స్య అధికారి అంజనేయస్వామి, మత్స్య క్షేత్ర అధికారిణి చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పౌరసరఫరాల అధికారిగా మల్లికార్జున్‌బాబు

*భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా పౌరసరఫరాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున్ బాబును శనివారం వివిధ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో జిల్లా పౌరసరఫరాల అదికారిగా చంద్రప్రకాష్ గత రెండు నెలల క్రితం బదిలీపై వెళ్ళగా అప్పటి నుండి ఖాళీగా ఉన్న భద్రాద్రికొత్తగూడెం జిల్లా పౌరసరఫరాల అధికారిగా డిస్ట్రిక్ మేనేజర్ (డి.యం) బాధ్యతలు నిర్వహించారు. శుక్రవారం నూతన జిల్లా పౌరసరఫరాల అధికారిగా మల్లికార్జున్‌బాబు బాధ్యతలు స్వీకరించగా శనివారం డీఎస్‌వో కార్యాలయంలో చౌకదుకాణాల డీలర్ల సంఘాలు, రైస్‌మిల్లర్ల సంఘాలు, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌బాబు మాట్లాడుతూ .. జిల్లాలో చౌకదుకాణ డీలర్లు సమయపాలన పాటిస్తూ కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు సక్రమంగా అందజేయాలని, మంచి పనితీరు ద్వారా జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని తెలియజేశారు. అదేవిధంగా రైస్‌మిల్లర్లు సకాలంలో ప్రభుత్వం నుండి తీసుకున్న ధాన్యాన్ని సీఎంఆర్‌కు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ బియ్యం రూపంలో అందజేయాలని తెలియజేశారు. జిల్లా డిప్యూటీ తహసిల్దార్‌లు (సిఎస్), కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లౌకిక దేశంలో ముస్లింలు ఉండకూడదా?

**-ఇస్లాం సంస్కృతిని చిదిమేయకండి**

**-ఇస్లామిక్ సభలో మౌలానా అబ్దుల్ ఖవీ**

ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి,ఖమ్మం:

ప్రజాస్వామ్యం, లౌకిక దేశమైన భారత్‌లో ముస్లింల సంస్కృతి, సంప్రదాయాలపైన ఆంక్షలు విధించడం ఆందోళన కలిగిస్తోందని ఇస్లాం ప్రభోధకుడు హజ్రత్ మౌలానా అబ్దుల్ ఖవీ అన్నారు. టోపి, గడ్డం కలిగిన ఉన్న వారిని అనుమానపు చూపులు చూడటం, దేశ ద్రోహులుగా ముద్రవేయడం బాధగా ఉందన్నారు. లౌకిక దేశంలో కూడ టోపీ, గడ్డం ఉండటం నేరమా? అని ఆయన ప్రశ్నించారు. ఖమ్మం నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ ఆధ్వర్యంలో జరిగిన ఏడవ వార్షికోత్సవ వేడుకలకు మౌలానా అబ్దుల్ ఖవీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా



మదర్సాలో ఖురాన్ కంఠస్తం పూర్తి చేసిన ఏనిమిది మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా మదర్సాలో జరిగిన బహిరంగ సభకు ముస్లింలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని వైపుల నుంచి ముస్లిం సమాజంపైన దాడి జరుగుతోందని, వీటి నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత ముస్లింపైన ఉందని అన్నారు. ముస్లిం సమాజం ఇస్లాం చూపిన మార్గాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఇంగ్లీష్ మీడియం చదువులకు మోజు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నేటి తరం పిల్లలు నిత్యం కుటుంబ కలహాల్లో మునిగి మానవ సంబంధాలు, విలువలకు దూరంగా ఉంటున్నారని అన్నారు. వీటికి తల్లిదండ్రులే బాధ్యులని, ఇంగ్లీష్ విద్య కోసం తమ పిల్లలను ఇస్లాంకు దూరం చేయడం వల్లే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇస్లాం బోధనలు,ఖురాన్ చదవడం, నేర్చుకోవడం వంటి విషయాలపై ఆసక్తి కలిగించాలని కోరారు. ముస్లిం సమాజానికి ముస్లింలే సిఫాయిలుగా మారాలని అబ్దుల్ ఖవీ సూచించారు. ఈ సభలో ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ, సయ్యద్ అహ్మద్,ముఫ్తీ జలాలుద్దీన్‌లు పాల్గొని ప్రసంగించారు.




## వృద్ధులకు అన్నదానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :



అబ్బుగొని తేజేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పీపుల్ ఫర్ నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ..అన్నిదానాల కన్న అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం సంతోషంగా ఉందని అన్నారు. అన్నదాన కార్యక్రమంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు



తెలిపారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఆనంద వ్యక్తం చేశరు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వహకులు నవీన్, అనిల్, మహేష్, శ్రీలేఖ, తేజష్ కుటుంబ సభ్యులు సమ్మయ్య,భాగ్యలక్ష్మీ, మణిదీప్, అక్షర, వెంకటేశ్వర్లు, నాగమణి, కార్తీక్, హరికృష్ణ, కావ్య, హర్షిత, వర్షిణి, ఎల్లమ్మ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## కమణీయం ..రమణీయం.. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## అయ్యప్ప భక్తుల అన్నదానికి ఎంపీ రవిచంద్ర వితరణ



ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో నగరంలోని వీడీఓస్ కాలనీలో నిర్వహిస్తోన్న అన్నప్రసాద వితరణ (అన్నదానం)కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర భారీ విరాళం అందజేశారు. అన్నదానానికి అవసరమైన పలు నిత్యవసర సరుకులను ఆయన సమకూర్చారు. ఈ సరుకులను ఎంపీ రవిచంద్ర తనయుడు వద్దిరాజు నిఖిల్ అయ్యప్ప భక్తుల సమక్షంలో నిర్వాహకులకు అందజేశారు. తొలుత ఆయనకు స్వాములు ఘన స్వాగతం పలికి పీఠం లోనికి తోడ్కొని వెళ్లారు. అక్కడ అభిషేకం, పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. నిఖిల్ స్వయంగా అయ్యప్ప భక్తులకు వడ్డించి వారి ఆశీస్సులు స్వీకరించారు. అయ్యప్ప భక్తుల ఆకలి తీర్చడం కోసం పెద్ద మనసుతో అన్నదానానికి అవసరమైన సరుకులు అందజేసిన ఎంపీ రవిచంద్రకు పీఠం నిర్వాహకులు, అయ్యప్ప భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. పీఠం వ్యవస్థాపకులు తాంద్ర రాంప్రసాద్ గురుస్వామి, పగడాల కిషోర్,శీలంశెట్టి జానకిరామ్,గుత్తా శేఖర్,శీలం గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వన సమారాధనకు తరలిరండి

స్తంభాద్రి,నవంబర్ 5 ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని గొల్లగూడెం రోడ్డులో ఆదివారం జరగనున్న వన సమారాధనకు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి కోరారు. చెరుకూరి రామకోటి గార్డెన్, మమత హాస్పిటల్ వెనుక ప్రాంతంలోని మామిడితోటలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈ వన సమారాధన ఏర్పాటు చేసినట్లు వివరించారు. వన సమారాధనకు పద్మశాలీ కుటుంబ సభ్యులు, జిల్లా ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, యువజన, మహిళా సంఘాల బాధ్యులు హాజరవుతారని పేర్కొన్నారు.



## బీఎస్పీ పార్టీలో భారీ చేరికలు



ఖమ్మం, నవంబర్ 5, ప్రభాతవార్త :

బహుజన సమాజ్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. బీఎస్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా॥ అల్లిక వెంకటేశ్వరరావు సమక్షంలో బీఎస్పీలో ఈ చేరికలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు బహుజన సమాజ్ పార్టీకి ఆదరణ పెరుగుతుంది. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామం వడ్లమూడి రాజా ఆద్వర్యంలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా డా॥ అల్లిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... డా॥ ఆర్ఎస్ ప్రవీణకుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ గొప్పగా ముందుకు పోతుంది. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ మరింత పెరిగి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా బీఎస్పీ ఉపాధ్యక్షులు చావాగాని వెంటకనాగప్రసాద్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ పిసీ వీరస్వామి, నాయకులు ఎ వీరబాబు, తదితరులు ప్రసంగించారు. రాజేశ్వరపురం గ్రామానికి చెందిన వడ్లమూడీ బాబు, బత్తిని వీరయ్య, బొజ్జ వెంకన్న, వడ్లమూడి వెంకట్రావ్, వడ్లమూడీ మరియమ్మ, నామవరపు ప్రవీల, బొజ్జ లింగమ్మ, బత్తిని రమాదేవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్ బ్యాట్మింటన్ విరాట్ కోహ్లి జన్మదిన వేడుక

రఘునాధపాలెం ప్రభాతవార్త:



ఇండియా క్రికెటర్ బ్యాట్మింటన్ విరాట్ కోహ్లి జన్మదిన వేడుకను శనివారం రాత్రి మంచుకొండ గ్రామంలో ఆనందోత్సావాల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోహ్లి ని ప్రశంసిస్తూ ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ మహాసేన జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు ఆధ్వర్యంలో స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షులు అంగడాల అనిల్ కుమార్, ఖమ ్మంటౌన్ అధ్యక్షులు వడకాల ప్రవీణ్, జిల్లా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ యూత్ అధ్యక్షులు మాడపాక వృద్ధి , ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు పసలపూడి రమేష్‌రాజు, వినయ్ సందీప్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.




# గోల్‌మాల్ సంఘాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్5ః

గోల్ మాల్ చేస్తూ గాడీ మాటలు చెప్పే కాలం చెల్లిన సంఘాల పట్ల సింగరేణి కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శనివారం పీకేఓసీ-2 వద్ద గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సేవ చేసే సంఘం టీబీజీకేఎస్ మాత్రమే అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ గెలిచిన తరువాత యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవతో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిందన్నారు. కొత్త క్యాడర్ స్కీమ్, అలవెన్స్‌ల పెంపుదల లాంటి చారిత్రాత్మక ఒప్పందాలు టీబీజీకేఎస్‌తో మాత్రమే సాధ్యం కావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సింగరేణి కార్మాకులంటే అపారమైన అభిమానం ఉండటం వల్ల అనేక సంక్షేమ కార్యాక్రమాలు ప్రవేశపెట్టి అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రావూఫ్, బ్రాంచి నాయకులు డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, కృష్ణ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, సీహెచ్ అశోక్, ఫిట్ సెక్రటరీలు, షిపు ఇంచార్జిలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన జడ్పీటీసీ పోశం నర్సింహారావు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్5ః



మండలంలోని కట్టుమల్లారం, మణుగూరు పట్టణంలోని ఆదర్శనగర్ గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాలను మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు శనివారం సందర్శించి పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో పిల్లల వివరాలు, రికార్డులు పరిశీలించారు. పిల్లలు సక్రమంగా కేంద్రాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అవకతవకలు లేకుండా కేంద్రాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు, కో-ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభ




మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్5ః

మణుగూరు పట్టణంలో శనివారం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ మణుగూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భూమి, భుక్తి పేద ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు సబ్ డివిజన్ ఆ పార్టీ నాయకులు ఎండీ గౌస్ మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి 7 వరకు పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పలుపులో భాగంగా అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే మణుగూరులో నిర్వహించడం జరిగిందన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమిస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ తమ పాలనను కొనసాగిస్తున్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల పట్ల ఉద్యమించాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవి, ధనలక్ష్మీ, స్వరూప, ఉమా, నాగలక్ష్మీ, శ్రీలత, సాయమ్మ, శారధ, లక్ష్మీ, లీలా తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న శారీరక దారుఢ్య శిక్షణ శిబిరం ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్5ః



ఈ నెల 7న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు పోలీసు రిక్రూట్‌మెంట్ శారీరక దారుఢ్య శిక్షణ శిబిరం ప్రారంభించనున్నట్లు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు, కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ నియామకానికి అర్హత పొందిన అభ్య ర్థులకు సింగ రేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఇచ్చే శిక్షణకు ఇప్పటికే ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందుకు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 7న ఉదయం 8 షాట్స్, టీ షర్టు, షూస్ దరించి హాజరుకావాలని ఆయన తెలిపారు.

# శానిటేషన్,ప్లాంటేషన్ పనులను పకడ్బందీగా అమలు చేయాలి

## ఎంపివో పల్నాటి వెంకటేశ్వర్‌రావు




మణుగూరు రూరల్,నవంబర్ 05 ప్రభాతవార్త:

ప్రతి ఒక్క గ్రామ పంచాయితీలో కార్యదర్శులు శానిటేషన్ చేయించి నాటిన మొక్కలను రక్షించాలని ఎంపివో పల్నాటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మణుగూరు మండల పరిధిలోని రామానుజవరం, దమ్మకపేట, సాంబాయి గూడెం, తిర్లాపురం గ్రామ పంచాయితీలను ఆయన సందర్శించారు. ఇంటి పన్ను రిజిస్టర్స్, పంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. అయా గ్రామ పంచాయితీలోని డంపింగ్‌యార్డ్‌లను కలియ తిరిగారు. గ్రామ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామాలోని తడి పొడి చెత్తలను వేరు చేసి కంపోస్ట్ ఫిట్ షెడ్‌లకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. అనంతరం పెండింగ్ బకాయిలను, గ్రామల్లోని పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువులో పెంపకానికి చేపపిల్లలను వదిలిన ఎంపీపీ

అశ్వాపురం,నవంబర్05,ప్రభాతవార్త.



మండలంలో అతిపెద్ద సాగునీటి వనరైన తుమ్మల చెరువులో పెంపకానికి మత్స్యశాఖ ఆధ్వర్యంలో నూరుశాతం రాయితీపై అందజేసిన 3,20,900, బొచ్చ, శీలవతి, మోసు రకాల చేపపిల్లలను శనివారం ఎంపీపీ ముత్తినేని సుజాత చేతులమీదుగా చెరువులో వదిలారు. మత్స్యశాఖ జిల్లా అధికారి వీరన్న, ఫీల్డ్ ఆఫీసర్ కోటేశ్వరరావు,ఎంహెచ్‌డి జిల్లా నాయకులు గొల్లపల్లి నరేష్‌కుమార్, సిబ్బంది రాంబాబు, భార్గవ్, సాయికుమార్, అనిల్‌కుమార్, యువజన నాయకులు ఐలపాక వరప్రసాద్,బైగాని శివగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోడుభూములకు ప్రభుత్వం పట్టాలు జారీచేయాలి



అశ్వాపురం,నవంబర్05,ప్రభాతవార్త.

మండలంలో గిరిజనులు సాగు చేసుకున్న పోడుభూములకు ప్రభుత్వం పట్టాలు జారీ చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోర రవి కోరారు. శనివారం ఆయన కుర్వాపల్లికొత్తూరు గ్రామ గిరిజనులు సాగుచేసుకున్న పోడుభూముల సమగ్ర సర్వే నిర్వహించి,ఎఫ్ఆర్‌సీ కమిటిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరుతూ ఐటీడీఏ ఏపీఓ హెచ్ డేవిడ్ రాజుకు వినతిపత్రం అందజేశారు. దరఖాస్తు తీసుకున్న ఏపీఓ ఎఫ్ఆర్‌సీ కమిటిలో దరఖాస్తు చేసుకున్న అన్ని భూమలను సర్వే చేయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రభుత్వం పోడుభూముల సమస్య పరిష్కారంకొరకు 2006అటవీహక్కుల చట్టం ప్రకారం పెండింగ్‌లోవున్న దరఖాస్తులకు పట్టాలు ఇచ్చి, 1)70, పీసా, సుప్రీంకోర్టు సమతా తీర్పును, 2006అటవీహక్కుల చట్టంతోపాటు, ఆదివాసీ చట్టాలను అమలు చేస్తే సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు, ఇఫ్టూ మణుగూ రు ఏరి యా నాయకులు వైఎస్ రెడ్డి, మండల నాయకులు పావు రాల లాలయ్య, మలికంటి రాము, వంక రామయ్య, పాయం కృష్ణ, కణితి భూపతి, పైదా భద్రయ్య, సోందె గోపమ్మ, గొంది లక్ష్మి, తాటి వెంకటేశ్వర్లు, మెస్స భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని వినతి

**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను పెంచాలని, పని భద్రత కల్పించాలని, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి డి.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలోని సీనియర్ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చెత్తా చెదారం మధ్య తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేస్తూ పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నప్పటికీ వారి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు భూక్య లింగ, బానోత్ తావుర్యా, జరుపుల సుందర్, కత్తుల ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.






## పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా శ్రీకాంత్‌రెడ్డి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల ఇల్లెందు సమితి యూనిట్ ఎన్నికలు శనివారం ఇల్లెందు మండల పరిషత్ కార్యాలయంలో జరిగాయి. ఎన్నికల అధికారిగా నియమించబడిన చిరంజీవి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడు, జిల్లా కౌన్సిలర్-1 పోస్టులకు మాత్రమే ఓటింగ్ జరగగా, మిగతా పోస్టులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఇల్లెందు సమితి యూనిట్ అధ్యక్షునిగా యాచవరపు శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికవ్వగా, జిల్లా కౌన్సిలర్-1గా కేవీడి ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో వీరితో పాటు ఉపాధ్యక్షులుగా పానల జయకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా తోటకూర వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా పి.శ్రీనివాసరావు కోశాధికారిగా కె.వెంకయ్య, జిల్లా కౌన్సిలర్-2 సాదు వెంకటేశ్వర్లులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో జిల్లా నాయకులు డి.విధ్యాధరరావు, అంకుబాబు, ఎం.రాజేష్, మోహన్‌రెడ్డి, తాళ్లూరి రవి, సర్వరాజ్‌లు పర్యవేక్షించగా, గెలిచిన అభ్యర్తులను జిల్లా నాయకులు, యూనిట్ ఉద్యోగులు అభినందించారు.

## బాలికల అభివృద్ధికి ఎన్నో చట్టాలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** బాలికల అభివృద్ధికి ఎన్నో చట్టాలున్నాయని అవి వినియోగించుకోవాలని ఇల్లెందు మండల న్యాయ సేవా సహకారసంస్థ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి జనమంచి ముఖేష్ అన్నారు. ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహంలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ముఖేష్ మాట్లాడుతూ హాస్టల్ బాలికలు చదువు పట్ల ఎక్కువగా కృషి చేయాలన్నారు. హాస్టల్లో కష్టపడి చదివి పెద్దప్దె ఉద్యోగాలు పొందాలని సూచించారు. బాలికల అభివృద్ధికి ఎన్నో చట్టాలు అండగా ఉన్నాయన్నారు. వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు టి.మహేష్, దంతాల ఆనంద్, ఉమామహేశ్వరరావు, కార్తీక్, యుగంధర్, అనిత, నాగేశ్వరరావు, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తి హాస్టల్లోని వంటగది, గదులను, మూత్రశాలల్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.

## కాసాని ఎంపిక పట్ల హర్షం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** తెదేపా రాష్ట్ర అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ నియామకం పట్ల తెదేపా పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమవేశ్‌బాబు తెలిపారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పార్టీ ప్రారంభం నుంచి బీసీలకు పెద్దపీఠ వేస్తుందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటుబ్యాంకుగానే చూస్తున్నప్పటికీ కేవలం తెదేపా మాత్రమే పదువులను ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తుందని స్పష్టం చేశారు. కాసాని జ్ఞానేశ్వర్‌కు రాజకీయంగా మంచి అనుభవం ఉందని ఆయన సారథ్యంలో రాష్ట్రం తెదేపా పూర్వవైభవం రానుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పి.బాలకృష్ణ, శ్యామ్‌తివారీ, కంది రవి, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ, గొగ్గెల రాజేశ్, ముక్కు త్రివేద్ పాల్గొన్నారు.

## దినసరి ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఆరునెలలకు ఒక సారి వేతనాలు వస్తుంటే పూట గడవక ఇబ్బందులు పడుతున్న దినసరి ఉద్యోగుల సమ్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రామంచర్ డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో దినసరి వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ముప్పై ఏళ్లుగా దినసరి ఉద్యోగులుగా గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, గిరిజన హస్టళ్లలో పని చేస్తున్న వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. నెలవారీగా వేతనాలు రాకపోవడంతో అప్పులు చేసి జీవనం కొనసాగిస్తున్నట్లు వెళ్లడించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిరోజులుగా దినతసరి ఉద్యోగులు సమ్మె చేస్తుండటంతో రొంపేడు, ఇల్లెందు బాలికల హాస్టల్, బొజ్జాయిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరుపున వారికి సంఫీభావం ప్రకటించి మనోధైర్య కల్పించినట్లు వెళ్లడించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మురళి, జిల్లా అధికారి ప్రతినిధి రజత్ కోరి, ఓబీసీ నాయకులు చాట్ల కృష్ణ, పట్టణ బీజేవైఎం అధ్యక్షుడు రేవల సందీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్స్‌ను వెంటనే ప్రకటించాలి



**గుండాల, ప్రభాతవార్త :** బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్స్‌ను వెంటనే ప్రకటించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు (డీవీ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మామకన్ను ఆశ్రమ పాఠశాలలో జరిగిన పీఆర్‌టీయూ సమావేశంలో మాట్లాడారు. సంవత్సరాల తరబడి ప్రమోషన్లు, బదిలీలు లేక ఉపాధ్యాయులు నిరాశకు లోనవుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు నిరంతరం ఆన్‌లైన్ శిక్షణల పేరిట బోధనకు దూరం చేస్తున్నారని ఇక మీదట ఆన్‌లైన్ శిక్షణ కానీ, ఏ రకమైన శిక్షణ నిర్వహించరాదని డిమాండ్ చేశారు. గిరిజన విద్యాశాఖలో 56 జీవోని అమలు పరచాలని, మిగిలిన సీఆర్‌టీలను విధుల్లోకి తీసుకోవాలని, సీపీఎస్ విధానాన్ని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు వి.వీరస్వామి, ప్రధాన కార్యదర్శి జి.చిన్నజగ్గు, జిల్లా నాయకులు ఎం.బాలాజీ, చిన్న, నరేందర్, సేనా, లక్ష్మణ్, రాంబాబు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్స్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**గుండాల, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ ఈనెల ఆరున టేకులపల్లి మండలం బోడులో జరుగుతుందని, ఈ మహాసభకు గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) నాయకులు యాసారపు వెంకన్న కోరారు. శనివారం గుండాల మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులతో ప్రభుత్వం ఎట్టిచాకిరి చేయిస్తుందని, సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమావే వేతనం జీవోని అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు రూ.21,500 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. బోడులో జరిగే మహాసభకు అధికా సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ విజయరాజు, గోపయ్య, చిరంజీవి, బాయమ్మ, చీమల సమ్మయ్యలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్ని పరిశీలించిన ఎంపీడీవో

**టేకులపల్లి, (ఇల్లెందు), ప్రభాతవార్త :** టేకులపల్లి మండలంలోని మంద్రాస్‌తండా, బిల్లుడుతండా, చింతోనిచెలక గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను ఎంపీడీవో దుద్దుకూరు బాలరాజు శనివారం పరిశీలించారు. చింతోనిచెలకలో ఏర్పాటు చేసిన నర్సరీ, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లను పరిశీలించి ఉపాధి హామీ పనులకు కనీసం పంచాయతీ నుంచి 20 మంది కూలీలకు తగ్గకుండా హాజరు కావాలని కూలీలతో మాట్లాడారు. మద్రాస్‌తండాలో ఇంకుడు గుంతల నిర్మాణంలాను పరిశీలించారు. బిల్లుడుతండాలో తెలంగాణ క్రీడా ప్రాంగణానికి అందజేసిన ప్రదేశాన్ని పరిపీలించారు. కార్యక్రమంలో ఏపీవో కాలంగి శ్రీనివాస్, సర్పంచి వీసం నీలమయ్య, గ్రామ కార్యదర్శి దీప్తి, క్షేత్ర సహాయకులు రత్నాకర్‌లు పాల్గొన్నారు.



### ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు

**కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:** వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో 50ఏళ్ళ విప్లవ ఉద్యమంలో సమ సమాజం కోసం అసువులు బాసిన అమరుల వీరుల స్పూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ప్రజాపంథా పార్టీ కామేపల్లి,కారేపల్లి సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్వీ రాకేష్ పిలుపునిచ్చారు. కొత్త లింగాలలో శనివారం నిర్వహించిన అమరవీరుల వారోత్సవ సభలో మాట్లాడుతూ....భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం, సమ సమాజ స్దాపన లక్ష్యంగా విప్లవ కారుల నాయకత్వంలో లక్షల ఎకరాల భూములు పేద ప్రజలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో చారుమజుందార్, చంద్రపుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, డీవీ కృష్ణ, దొరన్న, ఎల్లన్న, లింగన్న లాంటి అనేక మంది ఉత్తమ కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాల కోసం తమ ప్రాణాలను అర్పించారని కొనియాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రోజురోజుకు విపరీతంగా నిత్యావసర సరుకులు పెట్రోల్, డీజీల్, వంటగ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఇఓ

### విధుల పట్ల నిర్లక్ష్యం తగదు:ఎంఇఓ



*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
ఎంఇఓ కృష్ణయ్య శనివారం మండలంలోని నందమూరినగర్, పేటమాలపల్లి, పండువారిగూడెం, రామన్నగూడెం, గాండ్లగూడెం, వడ్డెరంగాపురం, దురదపాడు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంఆర్‌సి బృందంతో కలిసి సందర్శించిన ఆయన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమంపై అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. వడ్డెరంగాపురంలో రికార్డులు సరిగా లేకపోవడం, సమయపాలన పాటించకపోవడం, ఉపాధ్యాయుల గైర్హాజరుపై ప్రధానోపాధ్యాయురాలికి షోకాజ్ నోటీస్‌లు ఇచ్చారు. దురదపాడు హెచ్‌ఎం సందర్శనా సమయంలో నిద్రిస్తూ కనబడటంపై మందలిచారు. విధుల పట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని ఇప్పటికే విద్యార్థులు ఎంతో నష్టపోయారని వారికి సరైన విద్యా ప్రమాణాలు అందించుటకు, కనీస సామర్థ్యాలను రాబట్టుటకు ఉపాధ్యాయులు ఏకతాటిపై కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు ప్రభాకరాచార్యులు, మల్లేశ్వర నాయక్, హనుమంతు, ఎంఐఎస్ రమేష్, సిసిఓ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు



*కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:*
కామేపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం వారి ఆధ్వర్యంలో సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్ అధ్యక్షతన శనివారం హెచ్ఐవి, సుఖవ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సూపర్‌వైజర్ మధుబాబు మాట్లాడుతూ...గర్భిణీ స్త్రీలు రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ పరీక్షలు ఉచితంగా చేస్తారని, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ రాందాసునాయక్ మాట్లాడుతూ.... హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల జాగ్రత్తలు పాటించాలని గ్రామాన్ని హెచ్ఐవి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, హెచ్‌ఎం మస్తాన్, ఉపాధ్యాయుడు రాజు, లింక్ వర్కర్ నాగేశ్వరరావు, వార్డు మెంబర్స్, ఉప సర్పంచ్ అజ్మీరా అర్జున్, ఏఎన్ఎం ఉషా, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, ఏ. నిర్మల, వై. జ్ఞానమ్మ, యువకులు, పాల్గొన్నారు.

## వరికి మద్దతు ధర రూ.2500 చెల్లించాలి

*చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*
వరి పంటకు మద్దతు ధరగా ప్రభుత్వం ఒక్కో క్వింటాకు, రూపాయలు 2500 చొప్పున చెల్లించాలని ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు ఎంసిపిఐయు ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ బన్సిలాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అకాల వర్షాలు, తెగుళ్ల మూలంగా పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఈ క్రమంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం మద్దతు ధర రెట్టింపు చేసిందన్నారు. అలాగే వరి కోత పనులు ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అసైన్డ్ లామని భూములకు పట్టాలు ఇవ్వాలని ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టివ్వాలని పేర్కొన్నారు. అలాగే అకాల వర్షాలతో పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నందున ప్రభుత్వం సర్వే చేపట్టి ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకేఎఫ్ నాయకులు, నాగెల్లి కొమురయ్య, బుర్రి శ్రీను, రాజిరెడ్డి, అచ్యానాయక్ తదితరులు ఉన్నారు.

## నర్సరీ కేంద్రాలపై దృష్టిపెట్టాలి

*చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*
నర్సరీ కేంద్రాల నిర్వాహణపై గ్రామపంచాయతీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్‌చార్జి ఎంపిడివో ప్రకాష్ అన్నారు. మండలంలోని కోనాపురం తిమ్మరాయినిపహాడ్ గ్రామాలను శనివారం సందర్శించారు. ఆయా గ్రామపంచాయతీలలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉన్నటువంటి నర్సరీ కేంద్రాలకు వెళ్లి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వచ్చే జూన్ కల్లా నర్సరీ కేంద్రాలను శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రీన్ ప్లాన్‌లో వచ్చిన మొక్కల డిమాండ్‌ను బట్టి వాటిని ఎంపిక చేయాలన్నారు. ప్రధానంగా రైతులకు వ్యవసాయ భూములకు అవసరమయ్యేలా కాగా వ్యవసాయ భూములను ప్రధానంగా ఎంపిక చేసుకొని రైతులకు వ్యక్తిగతంగా మొక్కల నిర్వాహణపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ మొక్కలు, ప్లాట్ ఫౌండేషన్‌పై దృష్టి సారించాలన్నారు.

## మెచ్చాను కలిసిన పాపిడిగూడెం వాసులు



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
మండలంలోని పాపిడిగూడెం గ్రామస్థులు శనివారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును కలవడం జరిగింది. పాపిడిగూడెం గ్రామ సమీపంలో దాదాపు 100 సంవత్సరాల నుండి ఉన్న సత్తెమ్మ తల్లి దేవాలయాన్ని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పూజించుకుంటున్నారు. కాగా ఆలయం వద్ద సమ్మక్క, సారక్కల గద్దెలు నిర్మించ దలచిన నేపథ్యంలో అటవీ అధికారులు ఎటువంటి నిర్మాణాలు చేయవద్దని పనులను అడ్డుకున్నారని గ్రామస్థులు మెచ్చాకు వివరించారు. ఈ విషయంపై అటవీ అదికారులతో మాట్లాడతానని మెచ్చా వారికి హామీ ఇచ్చారు.

## ఘనంగా వన దుర్గాంబిక ఆలయంలో పూజలు
## నేడు కార్తీక వన సమారాధన



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అతి పురాతనమైన శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి వారి 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈక్రమంలో శనివారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం ఆలయంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తుంది. అయ్యప్ప, భవాని దీక్ష దారులకు ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేయడం జరిగిందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

## మండల ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ విజ్ఞప్తి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త:*
కోవిడ్ వాక్సిన్‌లపై అశ్వారావుపేట మండల ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ శనివారం ఓ ప్రకటనలో పేర్కొంది. మండలంలోని అన్ని గ్రామాలలో గల ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది వద్ద అన్ని రకాల కోవిడ్ వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయని కావున 2వ డోస్ తీసుకొని ఆరు నెలలు దాటి ఉంటే తప్పక బూస్టర్ డోస్ తీసుకోవాలని, బూస్టర్ డోస్ 18 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని తెలిపారు. ఈ బూస్టర్ డోస్ వలన ఉపయోగం ఉంటుందని, ఎటువంటి చెడు ప్రభావాలు ఉండవని కావున మండల ప్రజలు గమనించి బూస్టర్ డోస్ వేసుకోవాలని సూచించారు.




## భక్తిప్రపక్తులతో కార్తీకమాస ద్వాదశి పూజలు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శనివారం కార్తీకమాస ద్వాదసి పూజా కార్యక్రమాలను భక్తులు భక్తిప్రపక్తులతో నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో ఏకాదశి ఉపవాసములు ఉండి ద్వాదశి రోజున భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు. అదే విధంగా ఆలయాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

## వాసవిక్లబ్‌ల సేవలను గుర్తిస్తూ పురస్కారాలు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం వాసవిక్లబ్ జోన్ సోషల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లిఖార్జునరావు పాల్గొనగా అశ్వారావుపేట, దమ్మపేట పరిధిలో క్లబ్బుల వారు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ మెమొంటోస్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరావు, బోగవల్లి రాంబాబు, దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, సత్తుపల్లి క్లబ్ ప్రెసిడెంట్ పురుషోత్తం, పోలిశెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నందిపాడులో అమరవీరుల సంస్మరణ సభ



*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త:*
సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా ఆధ్వర్యంలో మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో శనివారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో జిల్లా నాయకులు జి ప్రభాకర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం వేలాది మంది విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని అన్నారు. అమర వీరుల ఆశయాలను సాదించినప్పుడే మనం వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, శ్రీరాములు, కుంజా అర్జున్, కారం మల్లేశు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో చిన్నారుల సంరక్షణ సమావేశం

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 5*

సింగరేణి మండలం గుంపెల్లగూడెంలో శనివారం విలేజి లెవల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పంచాయతీలో ప్రధానంగా చిన్నపిల్లల సంరక్షణకు సంబందించి చేపట్టాల్సిన చర్యలపై సర్పంచ్ గుగులోతు రాములు అధ్యక్షతన 20 మందితో నూతన కమిటిని ఏర్పాటుచేసారు. ఈ కమిటిలో సర్పంచ్, చైర్మన్, అంగన్వాడీ టీచర్లు కన్వీనర్లుగా ఉండి గ్రామంలో చిన్నపిల్లల సంరక్షణకు



చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా అధికారి హరిశ్చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారుల సంరక్షణకు ప్రభుత్వం అనేక చట్టాలను చేస్తున్నదని వాటికి అనుగుణంగా కమిటి తమ పనులు కొనసాగించాలని కోరారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపటంతోపాటు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం అందుతుందా లేదా అనేది కూడా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఈ కమిటిలో పంచాయతీ కార్యదర్శి, ఆర్ఎంపి వైద్యులు, చర్చిపాస్టర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అమలుచేయాలని వినతి

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 5*

పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన వర కర్లు, ఆయాలకు కనీస వేతనాన్ని అమలుచేయడంతోపాటు ప్రధానసమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మండల తాహశీలా ్దర్ కె రవికుమార్‌కు సిఐటియు ఆధ్వర ్యంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కనీసవేతనం రూ. 20వేలు అందజేయాలని ఉద్యోగ భద్రతను కల్పిస్తూ స్కీమ్ వర్కర్స్‌ను పర్మినెంటు చేయాలని డిమాండ్‌చేసారు



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు అందజేయాలని సూచించారు. పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగ్‌వేతనాలు అందజేయాలని కోరారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించటంతోపాటు వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు అంగన్వాడీలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సిబ్బంది రిటైర్‌మెంటుబెనిపిట్లు ఇవ్వాలని, కార్మికులుకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె నరేంద్ర, కె రవి, మంగతాయి, నాగమణి, నరసమ్మ, నాగేశ్వరరావు, హుస్సేన్, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

*వైరా, నవంబర్05, ప్రభాతవార్త:*

కార్మిక హక్కులను ప్రభుత్వాలు కాళరాస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం సిఐటియు వైరా పట్టణ 5వ మహాసభ స్థానిక బోడేపూడి భవనం నందు పాపగంటి రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పతాకాన్ని జిల్లా నాయకులు షేక్ జమాల్ ఆవిష్కరించారు. అనంతరం మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాళరాస్తుందని, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం 46 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక వర్గాన్ని వెట్టిచాకిరిలోకి



నెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది కార్మికులు అమరత్వం ఫలితంగా సాధించుకున్న 8గంటల పనిదినాన్ని తిరిగి 12 గంటల పనిదినంగా మార్చడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, కార్మిక వ్యతిరేక శక్తులను తరిమేయడం కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు సిఐటియు పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అమలు చేయాలని, మధ్యాహ్నం భోజనం వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3వేల వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో భవిష్యత్తులో జరిగే ఉద్యమాల్లో కార్మిక వర్గం కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బత్తుల ప్రమీల, నూకల వెంకటేశ్వర్లు, గజ్జల శ్రీను, గిరి రవి, చేబ్రోలు కృష్ణమూరినత, ఫణితి వెంకటేశ్వర్లు, రమణయ్య, రామకృష్ణ, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

**సిఐటియు నూతన కన్వీనర్‌గా అనుమోలు**

సిఐటియు వైరా పట్టణ నూతన కమిటీని 21 మంది సభునయలతో ఎన్నుకున్నారు. సిఐటియు పట్ణ నూతన కన్వీనర్‌గా అనుమోలు రామారావు, కోకన్వీనర్‌గా పాపగంటి రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 19 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

# కుట్టుమిషన్, విద్యార్థికి ఆర్థిక సాయం

*వైరా, నవంబర్05, ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నంబూరి శ్రీనివాసరావు, కస్తూరి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిరుపేద మహిళ ధారావత్ మల్లీశ్వరికి కుట్టుమిషన్ అందజేశారు. అనంతరం బిటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థి శశికుమార్‌కు హాస్టల్ ఫీజు నిమిత్తం క్లబ్ ఆధ్వర్యంలో ధాతల ద్వారా రూ.14500లను అందించారు. జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధుకు లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్రిపెషన్ అవార్డులను ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. అనంతరం నంబూరి



శ్రీనివాసరావు దంపతుల పెళ్లి సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు,



నంబూరు రామారావు, కెవి.సుబ్బారావు, కాటేపల్లి రామకృష్ణ, వజినేపల్లి చక్రవర్తి, అబ్బూరి రమేష్, నూకల ప్రసాదరావు, నంబూరి విజయలక్ష్మి, గజ్జల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**సృజనాత్మకత, నైపుణ్యత గల విద్యను అందించాలి**

*మహబూబాబాద్ , ప్రభాతవార్త:*

ప్రతి విద్యా సంస్థలలో విద్యార్థులకు సృజనాత్మకత నైపుణ్యత గల విద్యను అందించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరగలమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సత్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నలంద జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ గట్ల శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోలి సత్యనారా యణ, విద్యాశాఖాధికారి పాల్గొన్నారు.




## మండల అభివృద్ధికి ఎమ్మెల్యే విశేష కృషి

-నిధుల మంజూరుతో రహదారుల పనులు



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 5*

సింగరేణి మండలంలో వివిధ పంచాయతీల్లో సిసి రహదారుల నిర్మాణానికి వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ నిధులు మంజూరి చేయడంతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్ అన్నారు. సింగరేణి మండలం తొడిదెల గూడెం పంచాయతీ పంతులు నాయక్ తండాలో రూ. 20లక్షల వ్యయంతో ఎంపిపి నిదుల నుండి సిసిరోడ్లను శనివారం ఎంపిపితో పాటు సర్పంచ్ బానోతు కుమార , ఎంపిటిసిలు ఉమాశంకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పలు గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. గ్రామాల్లో అంతర రహదారులతో పాటు లింక్ గ్రామాల రహదారులకు రహదరి సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు పంపామన్నారు. ఎంఎల్ఏ రాములునాయక్ ఆధ్వర్యంలో సింగరేణి మండలంలో అభివృది పనులలో ముందుకు దూసుకపోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డిల్లీ లక్ష్మీ, వార్డు సభ్యులు బూకా ్య మాంగిని, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, లాకావత్ జ్యోతి, బూకా ్య అనిత, కేలోతు మంగీలాల ,బోడ లకుపతి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీకి మినరల్ వాటర్ ప్లాంటు మంజూరు చేయాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 5*

సింగరేణి మండలం గుంపెల్లగూడెం పంచాయతీకి వాటర్‌ప్లాంటు మంజూరిచేయాలని శనివారం డోలమైట్ మైన్స్ అధికారి శివకుమార్‌కు గుంపెల్లగూడెం సర్పంచ్ గుగులోతు రాములు నాయక్, వార్డు సబ్యులు, పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందజేసారు. పంచాయతీలో ప్రజలకు తాగునీటి సమస్య ఇబ్బందికరంగా మారిందని మైన్స్ యాజమాన్యం సిఎస్ఆర్ నిదులు ద్వారా మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయడంతోపాటు సిసి రహదారులు , అంగన్వాడీ భవన నిదులు విడుదల చేయాలని కోరారు. పంచాయతీలకు విడుదలయ్యే నిధులు అభివృద్ధి పనులకు సరిపోవడం లేదని, డోలమైట్‌యాజమాన ్యం మైన్స్ ప్రభావిత గ్రామాలకు సహకారంఅందివ్వాలన్నారు. మైన్స్ డిజిఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మైన్స్ అధికారి చిట్టిరాజు, పంచాయతీ కార్యదర్శి నగేష్, పీసా కమిటి చైర్మన్ అశోక్ వార్డు సబ్యులు రేఖ, శ్రీను, కాంతి, దేవరకొండ లక్ష్మీనర్సయ్య చారి, వీరబాబు పాల్గొన్నారు.

**బోరు మరమ్మత్తులు పూర్తి చేసిన పంచాయతీ సిబ్బంది**

'ప్రమాదకరంగా గేటు వాల గుంత, పనిచేయని బోరుతో విద్యార్థుల ఇక్కట్లు' అనే శీర్షికతో వార్త దిన పత్రికలో శనివారం వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీ పాలకవర్గం పాఠశాలలోని బోరుకు మరమ్మత్తులు పూర్తి చేసారు. గత రెండు నెలలుగా విద్యార్థులకు బోరు పనిచేయకపోవడంతో పడుతున్న ఇబ్బందులను గుర్తించిన పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ బోరు మరమ్మత్తులు చేయించారు.

# విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలి

## - వీ.యం. బంజర్ సీఐ హనోక్

పెనుబల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను ఏర్పరచుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని వియం. బంజర్ సీఐ హనోక్ అన్నారు. శనివారం పెనుబల్లి ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన చలమాల గిరీష్ చంద్ర స్మారక ప్రధాన ఉత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వెంకట పుల్లయ్య, వియం. బంజర్ సీఐ హనోక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై



మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును ఉద్దేశంలో పెట్టుకుని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఏ రంగంలోనైనా వెనుకడగు వేయకుండా ముందుకు వెళ్ళే ఆలోచనలతో ఎదగాలని, ఇప్పుడు బహుమతులు పొందిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్‌లో రాబోయే విద్యార్థులు కూడా ఇలాంటి ఎన్నో సత్కారాలను పొందాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు అనిత, లయన్స్ క్లబ్ యూత్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చలమాల నరసింహారావు, సిపిఎం పార్టీ నాయకులు నల్లమల అరుణ్ ప్రతాప్, విద్యార్థి నాయకులు బెజవాడ సాయి శేషు, ఉపాధ్యాయులు అరవింద్, మల్లయ్య, అశోక్ తదితరులున్నారు.

## 32 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తల్లాడ, ప్రభాతవార్త , నవంబర్ 5

పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో దోహదపడుతున్నాయని ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 32 మందికి చెక్‌లు పంపిణీ చేసారు. నిరుపేద కుటుంబాలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా వైద్యుల సలహా మేరకు వైద ్యం పొంది బిల్లులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయడం ద్వారా చెక్కులు మంజూరవుతున్నాయని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, దిరిశాల ప్రమీల, ఆర్ వీరమోహనరెడ్డి,డి. వెంకట్‌లాల్, దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతి, దిరాశాల దాసురావు, జివిఆర్, గుండ్ల వెంకటి, ఓబుల సీతారామరెడి , మారెళ్ల



దేవేందర్, తేళ్లూరి రఘు, మోదుగు ఆశీర్వాదం,నాయుడు శ్రీను పాల్గొన్నారు

# యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

- ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీలో నగదు బదిలీ పథకం వర్తింపజేయాలి
- రాష్ట్ర గొర్రెల పెంపకందారుల ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్





కల్లూరు, నవంబర్ 05, ప్రభాతవార్త

యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సమాఖ్య రాష్ట్ర చైర్మన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కోరారు. కల్లూరులో శనివారం ఏర్పాటు చేసిన యాదవ, కురుమల మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ యాదవ, కురుమలకు ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీలో నగదు బదిలీ పథకం వర్తింపజేయాలని అన్నారు. రాష్ట్రంలో 7.69 లక్షల మందికి రూ. 12 వేల కోట్లతో గొర్రెల పంపిణికి సంబంధించి ప్రభుత్వం ఋణాలు ఇచ్చేందుకు నిర్ణయించిందని, దీనిలో భాగంగా 3.93 లక్షల మందికి మొదటి విడతలో గొర్రెలు పంపిణి చేయడం జరిగిందన్నారు. రెండవ విడతకు సంబంధించి ఋణాలు మంజూరు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని, వాటిని స ద్వ ని యొ వా గ ం చేసుకోవాలని సూచించారు. రెండవ విడతలో నగదు బదిలీకి సంబంధించి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, ఐటి మంత్రి కేటీఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, ముఖ్యంగా పిల్లలను చదివించి వారి భవిష్యత్‌కు తల్లిదండ్రులు బంగారు బాట వేయాలని కోరారు. 18 ఏళ్ళు నిండిన యాదవులకు సొసైటిలో సభ్యత్వం ఇవ్వాలని, 50 ఏళ్ళు దాటిన వారికి రూ. 5 వేలు పింఛన్ అందజేయాలని, గొర్రెలకు ఉచిత ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కాపరులకు ఇప్పుడు ఇస్తున్న భీమాను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.

డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ డిసిసిబి పరిధిలో చదువుకునేందుకు విదేశాలకు వెళ్ళే పిల్లలు 750 మందికి ఋణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వీటితో పాటు 35 శాతం సబ్సిడితో పిఎంఈజిపి, 50 శాతం సబ్సిడితో ఎన్ఎల్ఎం పథకాల ద్వారా పిండి, కారం, రైస్ మిల్లులు, ఇటుక, సిమెంట్, బ్రిక్స్, కోళ్ళఫారమ్, డైరీ ఫారమ్, జిరాక్స్ సెంటర్, టెంట్ హౌస్, పేపర్‌ప్లేట్స్ తదితర ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు వెంకట రమణ, మండల నాయకులు గంగుల బాబు, గుమ్మా రామకృష్ణ, గంగుల వెంకటేశ్వర్లు, మద్దెబోయిన నాగరాజు, మారుతి వెంకటేశ్వరరావు, చెన్ను వెంకటేశ్వరరావు, ఎనుముల శివ, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపేటలో ఆరోగ్య శిబిరం విజయవంతం

చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శనివారం ఆరోగ్య అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తులు తరళివచ్చారు. హెచ్ఐవి, ఏయిడ్స్, సు:ఖ వ్యాదులు, క్షయ తదితర వ్యాదులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా రిసోర్స్ పర్సన్ కే.జ్యోతి మాట్లాడుతూ సు:ఖ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వంటివి ప్రాణాంతక వ్యాదులు అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. అంతేగాక ప్రాథమిక స్థాయిలోనే వాటిని గుర్తించి మెరుగైన వైద్య సేవలు పొందాలన్నారు. దీనిపై వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, యువకులు ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఉప్పరి లక్ష్మి, ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, సంస్థ జోనల్ సూపర్‌వైజర్ కుమారస్వామి, లింగన్న, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త



## అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



పెనుబల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని తాళ్ళపెంట గ్రామంలో నర్సింహులు చెరువు కట్టపై ఉన్న శ్రీ కొంకరకొండ అభాయంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సత్తుపల్లి రూరల్ సిఐ హనోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి సమిష్ఠిగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది భక్తులు పాల్గొన్నారు.

## వ్యకాస రాష్ట్ర మహాసభలపై ప్రచారం



తల్లాడ, ప్రభాతవార్త , నవంబర్ 5

డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం తల్లాడ మండలం గోపాలపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ మహాసబలకు డిసెంబర్ 5న ఖమ్మంలోని ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ కాలేజి గ్రౌండ్స్‌లో సాయంత్రం 4 గంటలకు జరిగే బారీ బహిరంగసభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ హాజరవుతున్నారని చెప్పారు. ఈ మహాసభ జయప్రదం కోసం వ్యవసాయ కార్మికులు విరాళాల సేకరణ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులంతా తమ వంతు ఆర్థిక సహకారం అందించి బహిరంగసభలో పాల్గొనాలని అన్నారు ఈ కార్య క్రమంలో గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, పేరసాని వెంకటయ్య, సుంకర కృష్ణయ్య పాల్గొన్నారు.

## తల్లాడలో యాదవ కురుమల ర్యాలీ



తల్లాడ, ప్రభాతవార్త , నవంబర్ 5

గొర్రెల పంపిణీలో నగదు బదిలీ లక్ష్యంగా యాదవ కురుమలకు ప్రభుత్వం రూ. 75వేలు నగదు బదిలీ పథకాన్ని అమలుచేయాలని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజు వెల్లడించారు. శనివారం తల్లాడలో మండల అధ్యక్షులు ఎం పంపాద్రి, రాచబండి పాపారావు అధ్యక్షతన స్తానిక జిఎన్ఆర్ గార్డెన్ నుండి ఆర్‌బి గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం యాదవుల, కురుమల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుమ్మా వలరాజు, రాచబోయిన సైదులు, సురేష్, లింగయ్య, ఎనిగ శ్రీను, బాస్కర , రాజబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడలు భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలి

**శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి**

నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:

గ్రామీణ క్రీడలు భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం రాజేశ్వరపురం గ్రామం నందు రెండు తెలుగు రాష్ట్రాల మహిళా కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. తొలుత కబడ్డీ క్రీడా పోటీల జ్యోతిని ఆయన వెలిగించారు. ఈ తర్వాత మహిళా కబడ్డీ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. మహిళా కబడ్డీ క్రీడాకారులతో ఆయన కబడ్డీ ఆడి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ పురాతన సంస్కృతి



సాంప్రదాయాలను ప్రతిబింభించే విధంగా కబడ్డీ, ఎద్దుల పోటీలు, కోలాటాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన చెప్పారు. రాజేశ్వరపురం గ్రామస్తుల కోరిక మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తానని ఆయన చెప్పారు. గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం



బ్రహ్మయ్య, జెడ్పి వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య, మూటాపురం పిఏసిఎస్ చైర్మన్ బాగం హేమంతరావు, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,

# రజకుల హక్కుల సాధన కోసం కృషి చేస్తా.. రేపాకుల

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

సమాజంలో రజకుల వెట్టి చాకిరి చేసుకుంటూ జీవనం కొనసాగుతున్నారని రజకులు ఆర్థిక అభివృద్ధికై వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని నూతనంగా నియమించిన ఖమ్మం నియోజకవర్గ యువజన కన్వీనర్ రేపాకుల రవి శనివారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల పాపాయిగూడెం గ్రామానికి చెందిన రేపాకుల రవి ఖమ్మం నగరంలో ఇటీవల జరిగిన సమావేశంలో రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకోగా ఖమ్మం



నగర యువజన విభాగం నుండి కన్వీనర్‌గా రేపాకుల రవి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల తిరుమలాయపాలెం మండల రజక సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. ఆయనకు నియామక పత్రాలను మాజీ కౌన్సిలర్ డీసీఎంఎస్ డైరెక్టర్ జక్కుల లక్ష్మయ్య, జిల్లా కన్వీనర్ రేగళ్ళ సీతారాములు, రేగళ్ళ కొండలు పత్రాలను అందించి శాలువాతో సత్కరించారు. ఎన్నికైన రవి మాట్లాడుతూ... రజకుల హక్కుల సాధన కోసం రజకులందరినీ ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తానని రజక సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని ఆయన అన్నారు. నవంబర్ నెలలో కార్తీకమాసం సందర్భంగా చివరి మాసంలో రజక వన సమారాధన ఉన్నందున ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అక్రమ వెంచర్‌లో బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు

**వార్త కథనానికి స్పందన.**

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కూతవేటు దూరంలో తిరుమలాయపాలెం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 245/అ వ్యవసాయ భూముల్లో కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి కాగితాల మీదనే ప్లాట్లను విక్రయిస్తున్న దానిపై ఇటీవల వార్త పేపర్‌లో వచ్చిన కథనానికి పంచాయితీరాజ్ అధికారులు ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేశ్వరి, స్థానిక సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి సునీత, రెవిన్యూ శాఖాధికారులు స్పందించి గ్రామ పంచాయితీ రెవిన్యూ శాఖ అనుమతులు




లేకుండా వెంచర్ నిర్వహిసేనత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంచర్‌లో బోర్డును ఏర్పాటు చేశారు.

అదేలా ఉండగా అదే వ్యవసాయ భూమి నుంచి ఎస్ ఎస్సారెస్పీ కాల్వ ఉన్నట్లు... కానీ దాన్ని వెంచర్ నిర్వాహకులు పూడ్చి వేరే చోట



నుండి కాల్వను తవ్వినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. దాని వలన భక్త రామదాసు ఎస్సారెస్పీ నీళ్ళు వదిలినప్పుడల్లా చెరువులకు నీళ్ళు వెళ్ళట్లేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు స్పందించవలసి ఉంది.

# అమరుల త్యాగాలు వృధా కావు: పోటు ప్రసాద్

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త:

దోపిడి రాంబంధుల నుండి పేద ప్రజలను కాపాడేందుకు నిస్వార్ధంగా పేద ప్రజల కోసం కమ్యూనిస్టు మార్గంలో ఎందరో అమరులు తమ ప్రాణాలను పనంగా పెట్టి పేద ప్రజల కోసం పోరాడుతుంటే అలాంటి వారిని బూటకపు ఎన్‌కౌంటర్‌లతో పాలక ప్రభుత్వాలు మట్టు బెట్టాయి, అయినా ప్రతిఘటన ఉద్యమాలు ఆగవని ఐఎఫ్‌టియు జాతీయ ఉపాధ్యక్షులు పోటు ప్రసాద్ అన్నారు. ఎన్డీ ఆధ్వర్యంలో దమ్మాయిగూడెంలో అమరుల బహిరంగ సభ లో ప్రసంగిస్తూ మండలం లోని పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, దమ్మాయిగూడెం, రాజారాం గ్రామాల్లో శ్రీపాద రాయల సుభాష్ చంద్రబోస్, రాయల రాంబాయమ్మ లాంటి ఎంతో మంది పేద ప్రజల కోసం ప్రాణాలర్పించారన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలక



ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తూ పేద ప్రజలను పీడిస్తున్న దోపిడి వ్యవస్థకు వ్యతిరేకం గా ఎంతో మంది వీరులు తమ ప్రాతణాలను అర్పించారన్నారు. కమ్యూనిస్టులు పేద ప్రజల కోసం, ఎంతో మంది పేద ప్రజల భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి లక్షల ఎకరాల భూమిని పేదలకు అందించిన ఘనత కమ్యూనిస్టులకు ఉందని ఆయన అన్నారు. కానీ కొంత మంది నిస్వార్ధపరులు కమ్యూనిస్టు పార్టీలో ఉండి తమ



సొంత ప్రయోజనాలు ఆశిస్తూ నమ్మిన పార్టీలను మోసం చేస్తూన్నారన్నారు,. వ్యవస్థ మారాలని, అమరవీరుల ఆశయాలు కొనసాగాలంటే భావితరాలకు త్యాగాలు తెలియాలన్నారు. బహిరంగ సభలో కళాకారులు ఆటపాటలతో ప్రజలను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి మధు, పరకాల నాగన్న, మందుల రాజేంద్రప్రసాద్, విప్లవ్‌కుమారళ్, డివిజన్ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, కూసు చంద్రయ్యపగతిశీల జిల్లా నాయకులు షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.




## మిరప తోటలలో పురుగుల నివారణా చర్యలు చేపట్టండి



నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:

ప్రస్తుతం మిరప తోటలు పూత దశలో ఉన్నందున తామర పురుగ, నల్లివంటి పురుగులు ఆశించే అవకాశం ఉన్నందున పురుగుల ఉధృతిని గమనించి నివారించేందుకు రైతులు తగిన చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్‌వికె నారాయణరావు వెల్లడించారు. శనివారం ముజ్జుగూడెం గ్రామం నందు మిరప తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ఏవో ఎస్‌వికె నారాయణరావు రైతులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఏఇవో రామకృష్ణ, రైతుబంధు గ్రామ కన్వీనర్ దండా సత్యనారాయణ, రైతులు మేరుగు గోపి, సిరికొండ వెంకటేశ్వర్లు, చిగురుపాటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాలను తొలగించండి

నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:



శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను తొలగించి వెంటనే నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని సకల జనుల పార్టీ నేలకొండపల్లి మండల కమిటి అధ్యక్షుడు, పాలేరు ఇంఛార్జ్ ఎస్‌డిఎల్ రాంబాబు ప్రభుత్వాని డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం నేలకొండపల్లి ఎంఇవో రాములుకు ఆయన వినతిపత్రం అందచేసారు. అధిక ఫీజులు వసూళ్ళు చేస్తున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ



తిరుమలాయపాలెం,నవంబర్ 5, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర తనిఖీ చేశారు. డీలర్లు స్టాక్ రిజిస్టర్‌లను తప్పనిసరిగా ఆప్ డేట్ చేయాలని పీవోఎస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని అలాగే ఓ ఫారంలను పీసీలను లైసెన్సులలో పొందుపరచుకోవాలని డీలర్లను ఆదేశించారు. వీటిని అతిక్రమించిన వారిపై యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. స్టాక్ బోర్డులను తప్పనిసరిగా నిర్వహించాలని రైతులకు బిల్లులు ఇచ్చి వారి సంతకం తీసుకోవాలని డీలర్లను ఆదేశించారు. ఎక్స్పైర్ అయిన పురుగుమందులను సపరేట్‌గా ఉంచి స్టాక్ రిజిస్టర్‌ను మెయింటైన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం వ్యవసాయాధికారి ఎన్ సతారామిరెడ్డి, ఏఈవో ఆసియా తదితరులు పాల్గొన్నారు.